TARAJYOTHI TELUGU DAILY

తారాజ్యోతి

తెలుగుదిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్

శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026 | సంపుటి - 20 | సంచిక 348 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

రష్యా చమురు కొనవద్దని అమెరికా అల్టిమేటం

తీవ్రంగా స్పందించిన భారత్..!

రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలకు డొనాల్డ్ ట్రంప్ సర్కారు హెచ్చరికలు చేసింది. రష్యాపై ఆధారపడటం తగ్గించుకోకపోతే అసాధారణమైన ఆర్థిక ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. రష్యా చమురును ఇతర దేశాలు

2

ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరిస్తాం

'యువత భవితకు భరోసా' కార్యక్రమంలో మంత్రి నారాయణ

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖామంత్రి, నారాయణ విద్యాసంస్థల అధినేత పొంగూరు నారాయణ జిల్లాలోని కేఏసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన 'యువత భవితకు భరోసా' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు కళాశాల విద్యార్థులతో రెండు గంటల పాటు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని సాధ్యమైనంత వరకూ అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కేఏసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పాతకాలం నాటిదని, దీనిని పునరుద్ధరించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీటిని అందిస్తామని, విద్యార్థులు ఆడుకోవటానికి నెల రోజుల్లో స్పోర్ట్స్ కోర్టులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా.. తరగతి గదులు, టాయిలెట్స్‌ను ఆధునికీకరిస్తామని ఆయన మాట ఇచ్చారు. కేఏసీ కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారని మంత్రి నారాయణ అన్నారు. వారికి నారాయణ విద్యాసంస్థల ద్వారా ఉచిత సైకిళ్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. 15 రోజుల్లో 40 కంప్యూటర్లను

ఎన్నికల్లో ఉమ్మడి అజెండాతో వెళ్లనున్న కూటమి పార్టీలు

విజయవాడ : కూటమిలో ఎప్పుడు విభేదాలు వస్తాయా? అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గోతికాడ గుంటనక్కలా ఎదురు చూస్తున్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వ్యంగ్యంగా అన్నారు. గురువారం గన్నవరం సామాజిక ఆసుపత్రిలో వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. 2లో

గ్లోబల్ సెమీ కండక్టర్ తయారీ హబ్‌గా భారత్

భారత ఆర్థికవ్యవస్థ బలంగా పుంజుకుంటోంది : ప్రధాని మోడీ

ఢిల్లీ: గ్లోబల్ సెమీ కండక్టర్ తయారీ హబ్ గా భారత్‌ను తయారు చేయడమే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. గురువారం 'సెమీకాన్ ఇండియా 2026'ను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. చిప్ తయారీపై భారత్ ఫోకస్ పెట్టిందని.. దేశంలో తయారైన చిప్స్ ఇప్పుడు వినియోగదారులకు చేరుతున్నాయని చెప్పారు. సెమీకండక్టర్ తయారీకి ప్రధాన కేంద్రంగా మారే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ భారత ఆర్థికవ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దేశంపై అంతర్జాతీయ విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సెమీకండక్టర్ ఫిన్‌టెక్, లాజిస్టిక్స్ వంటి కీలక రంగాల్లో చోటుచేసుకుంటున్న అభివృద్ధి దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గురువారం సెమీకాన్ ఇండియా 2026 కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ప్రపంచం గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నా, ఇటీవలి త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థికవృద్ధిని నమోదుచేసిందన్నారు. ఇది మన ఆర్థికవ్యవస్థ స్థితిస్థాపకతను చూపుతోందని, గడిచిన 15 రోజుల్లో జరిగిన పరిణామాలే దీనికి ఉదాహరణ అని తెలిపారు. ముంబైలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఏజెంటిక్ ఏఐ, టోకెనైజేషన్, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపై చర్చ జరిగిందని, అలాగే దేశవ్యాప్తంగా దాదాపు 3,000 కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు కార్యకలాపాలు ప్రారంభించాయని గుర్తుచేశారు. ఈ కారిడార్లు దేశంలో సరుకు రవాణాను వేగవంతం చేసి

తరువాయి 2లో

రెండేళ్లలో దేశంలోనే అగ్రస్థానంలో సంగారెడ్డి మెడికల్ కళాశాల

మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 17 (నినాదం) : రాబోయే రెండేళ్లలో సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలను వైద్య విద్య, వైద్య సేవలు, మౌలిక వసతుల పరంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి మెడికల్ కళాశాల ప్రాంగణంలో హెటిరో ఫౌండేషన్ సౌజన్యంతో రూ. 1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్, క్రికెట్, కబడ్డీ కోర్టులు, ఓపెన్ క్రికెట్ గ్రౌండ్‌ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం వైద్య విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం

తరువాయి 2లో

22ఎ పాపం కాంగ్రెస్‌ది కాదు

బీఆర్ఎస్ భూ దోపిడీపై విచారణ: మహేశ్ గౌడ్

ఢిల్లీ : తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. పార్టీ అంతర్గత వ్యవహారాలు, పదవుల నియామకాలపై చర్చించారు. అనంతరం మహేశ్ మీడియాతో మాట్లాడుతూ.. 22ఎ పాపం కాంగ్రెస్ పార్టీది కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ దోపిడి చేసిందని ఆరోపించారు. ఉద్యమాలు చేసిన వారు సర్వం కోల్పోతే.. కేసీఆర్ కుటుంబం మాత్రం భూములను కొల్లగొట్టిందని విమర్శించారు.

తరువాయి 2లో

బిఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు అప్పులే మిగిలాయి

హైదరాబాద్: పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు అప్పులే మిగిలాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉద్యమకారులకు ఆస్తులు తగ్గితే .. కెసిఆర్‌కు రూ.లక్షల కోట్లు వచ్చాయని ఆరోపించారు. సిఎం రేవంత్, ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శల నేపథ్యంలో పొంగులేటి స్పందించారు. "2004 వరకు కెసిఆర్‌కు ఒక్క ఎకరా భూమి కూడా లేదు. ఎకరా భూమి కూడా లేదని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు

తరువాయి 2లో

ఫ్యూచర్ సిటీలో ఎస్‌బీఐ డేటా సెంటర్

10 ఎకరాలు కేటాయించిన సర్కార్

హైదరాబాద్ : తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న నగరం ఫ్యూచర్ సిటీ. ఈ సిటీలో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా చేరింది. ఫ్యూచర్ సిటీలో తన సొంత మెగా డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఎస్‌బీఐ సిద్ధమైంది. అందుకోసం రంగారెడ్డి జిల్లాలోని మీర్‌ఖాన్‌పేట పరిధిలో 10 ఎకరాల స్థలాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ కేటాయించింది. తొలుత ఈ డేటా సెంటర్‌కు 8 ఎకరాల వరకు ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వం భావించింది. కానీ ఎస్‌బీఐ అభ్యర్థన మేరకు 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించింది. మీర్‌ఖాన్‌పేట ప్రస్తుతం అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజాలకు హబ్‌గా మారుతోంది. అయితే అమెజాన్ సంస్థ కూడా ఇదే ప్రాంతంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.

నీకు నీ తమ్ముళ్లకు ఆస్తులు ఎలా వచ్చాయి

సీఎం రేవంత్‌కు కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్ : తెలంగాణలో భూముల చుట్టూ రాజకీయం నడుస్తోంది. కేసీఆర్ ఫ్యామిలీ భూమలు వివరాలను బయట పెట్టిన రేవంత్.. ఇవన్నీ ఎలా వచ్చాయని ప్రశ్నించారు. విచారణకు ఆదేశించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు ఎంత భూమి ఉందో వివరించారు. ఈ ఆరోపణల పైన బీఆర్ఎస్ ముఖ్య నేతల కేటీఆర్ ఘాటుగా స్పందించారు. తమ భూముల వివరాలన్నీ ఎన్నికల ఎఫిడవిట్ లోనే ఉన్నాయని చెప్పారు. సీఎం రేవంత్.. ఆయన తమ్ముళ్లకు ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేసారు. రేవంత్ సోదరుడు అంతరిక్ష కంపెనీలా ఎలా పెట్టారని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల పైన సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేసారు. వీటి పైన స్పందించిన కేటీఆర్ ఘాటుగా స్పందించారు. తాను అమెరికాలో చదువుకొని, ఉద్యోగం చేసిన డబ్బుతో భూములు కొనుక్కుంటే రేవంత్ రెడ్డి అవన్నీ అక్రమంగా రాయించుకున్న భూములని చెప్పడంపై సెటైర్ వేశారు. గోడలపై రాతలు రాసుకున్న నీకు..

తరువాయి 2లో

రష్యా చమురు కొనవద్దని అమెరికా అల్టిమేటం

కొనుగోలు చేయకుండా కొత్త ఆంక్షలతో కూడిన బిల్లును యూఎస్ కాంగ్రెస్ ఆమోదించిన నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికన్ కాంగ్రెస్‌లో రిపబ్లికన్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంటల్ మాట్లాడుతూ.. 'భారత్, చైనాలకు మా సందేశం ఒక్కటే. మీ పద్ధతి మార్చుకోండి. మీకు కావాల్సిన చమురు, గ్యాస్‌ను వేరే దేశాల నుంచి కొనండి. బుజ్జగింపులు సరైన వ్యూహం కాదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కొత్త ఆంక్షల ద్వారా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చలవైపు నెట్టి, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ౹ా"పుతిన్, మా దగ్గర నీ నంబర్ ఉంది. ఉక్రెయిన్.. మీరు ఒంటరి కాదు" అని ఆయన అన్నారు. 'లిండ్సే ఓ గ్రాహం సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' పేరుతో రూపొందించిన ఈ చట్టం, రష్యా అధికారులు, బ్యాంకులు, అలాగే రష్యా ఇంధనాన్ని ప్రపంచవ్యాప్తంగా రవాణా చేస్తున్న 'షాడో ఫ్లీట్' (రహస్య ట్యాంకర్ల వ్యవస్థ) పై కఠిన ఆంక్షలు విధిస్తుంది. ఈ చట్టం ప్రకారం.. రష్యా నుంచి అత్యధికంగా చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటున్న మొదటి ఐదు దేశాలపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి కట్టబెడుతుంది. ఈ జాబితాలో భారత్, చైనాలు ప్రధానంగా ఉన్నాయి. అయితే రష్యా గ్యాస్ ఎగుమతుల్లో 15 శాతం కంటే తక్కువ దిగుమతి చేసుకుంటూ వాటిని తగ్గించడానికి గణనీయమైన చర్యలు తీసుకున్న దేశాలకు మినహాయింపు ఇచ్చారు. ఈ బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో 262-159 ఓట్ల తేడాతో ఆమోదం లభించింది. ప్రస్తుతం ఇది అధ్యక్షుడు ట్రంప్ సంతకం కోసం వేచి ఉంది. అమెరికా హెచ్చరికలపై భారత ప్రభుత్వం తీవ్రంగా, స్పష్టంగా స్పందించింది. తమ దేశ ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నామని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వివిధ దేశాల నుంచి ఇంధన సరఫరాలను కొనసాగిస్తామని స్పష్టంచేసింది. అమెరికా తీసుకుంటున్న ఇలాంటి చర్యలు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీస్తాయని తాము ముందుగానే వాషింగ్టన్‌ను హెచ్చరించినట్లు న్యూఢిల్లీ పేర్కొంది. ఈ బిల్లు ఆమోదాన్ని గమనించామని, దీనివల్ల ద్వైపాక్షిక సంబంధాలపై, అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై పడే ప్రభావం గురించి గత కొన్ని నెలలుగా అమెరికన్ అధికారులతో జరిగిన చర్చల్లో చాలా స్పష్టంగా వివరించామని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కూడా ఆ ప్రకటనలో ప్రభుత్వం స్పష్టంచేసింది. దేశంలోని వాణిజ్య, పారిశ్రామిక సంస్థలతో కలిసి ఈ చట్టంవల్ల కలిగే పరిణామాలను ఎదుర్కొంటామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. తమ భారీ జనాభా, ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా సురక్షితమైన, సరసమైన, నమ్మకమైన ఇంధన సరఫరాలు అత్యవసరమని భారత్ తన వైఖరిని తెలియజేసింది.

ఎన్నికల్లో ఉమ్మడి అజెండాతో వెళ్లనున్న కూటమి పార్టీలు

టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీలు సమన్వయంతో పని చేస్తున్నాయని అన్నారు. ఎన్నికల్లో ఈ మూడు పార్టీలు ఉమ్మడి అజెండాతో ప్రజల ముందుకు వెళ్లతాయని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తోపాటు బీజేపీ నాయకత్వం దీర్ఘకాలం కలిసి పనిచేయాలని ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 15, 20 ఏళ్ల పాటు కూటమి కొనసాగాలనే ఆలోచన వారిలో ఉందని అన్నారు. ఎన్డీఏ కూటమిలో జనసేన పార్టీ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై ఈ మూడు పార్టీలు దృష్టి సారించాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మరో గుడ్ న్యూస్

హైదరాబాద్ : తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోఅల్పదాయ వర్గాల కోసం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ సొంతింటి పథకానికి సంబంధించి 20-07-2026 తేదీన జారీ చేసిన డిమాండ్ నోటిఫికేషన్ ద్వారా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మరో అవకాశం కల్పించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ మరియు హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్, ఐఏఎస్ తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం కింద దరఖాస్తు చేసుకొని, ప్రస్తుతం కింది నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నివసిస్తున్న అభ్యర్థులు తమ పాత దరఖాస్తును ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గానికి బదిలీ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు 1. ఎల్బీ నగర్, 2. గోషామహల్, 3. ముషీరాబాద్, 4. చాంద్రాయణగుట్ట అర్హులైన అభ్యర్థులు తమ పాత దరఖాస్తు వివరాలతో తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోని కింది లింక్ ద్వారా 20-09-2026లోగా దరఖాస్తు బదిలీ కోసం అభ్యర్థించాలని శ్రీ వి.పి. గౌతమ్ సూచించారు. అభ్యర్థి ప్రస్తుతం నివసిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గానికి మాత్రమే దరఖాస్తు బదిలీ చేయబడుతుందని, ఈ బదిలీ నివాస ధ్రువీకరణతో పాటు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించిన అన్ని అర్హతలు, నిబంధనల పరిశీలనకు లోబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం అభ్యర్థులు కొత్తగా లేదా ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించరాదన్నారు. దరఖాస్తు బదిలీ చేయడం వల్ల ఇంటి కేటాయింపుపై ఎలాంటి హక్కు ఏర్పడదని, దరఖాస్తుల పరిశీలన, అర్హత నిర్ధారణ మరియు నిర్దేశించిన కేటాయింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే అర్హులైన వారికి ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి నగదు చెల్లించవద్దని శ్రీ వి.పి. గౌతమ్ కోరారు. అధికారిక సమాచారం తెలంగాణ హౌసింగ్ బోర్డు అధీకృత మార్గాల ద్వారా మాత్రమే తెలియజేయబడుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా తెలంగాణ హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ నంబరు 040-24603572ను సంప్రదించవచ్చు.

అర్హులైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి

హైదరాబాద్ : తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకంపై రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కోసం తొలి విడతగా రూ.1 లక్ష వరకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నవంబరు 19 నుంచి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని, ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, గురుకులాల పనితీరు, స్కాలర్‌షిప్‌లు, మౌలిక వసతులు, స్టడీ సర్కిల్ నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులను నేరుగా గవర్నమెంట్ ఆఫీసుల్లోనే స్వీకరించాలని, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు సెంట్రలైజ్ కిచెన్ ఏర్పాటుపై ఈ సమావేశంలో చర్చించారు. అలాగే గత పదేళ్లలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్, ఇతర సంక్షేమ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా డిగ్రీ కాలేజీల్లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టే అంశాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం అనేది తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో తీసుకొచ్చిన ఒక సంక్షేమ పథకం. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన యువత సొంతంగా వ్యాపారం లేదా స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం గరిష్టంగా రూ.3 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.

రెండేళ్లలో దేశంలోనే అగ్రస్థానంలో సంగారెడ్డి మెడికల్ కళాశాల

ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. వైద్య విద్యార్థులు ,చదువులో మంచి ర్యాంకులు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే వైద్యం, విద్య, సాధికారత, సామాజిక భద్రత వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన వైద్య సదుపాయాలతో ఆసుపత్రుల నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. సుమారు రూ.500 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలు కలిగిన ఆసుపత్రుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మెరుగైన వైద్య సేవలు, ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తెలంగాణను వైద్య రంగంలో దేశంలోనే ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులో వైద్యులుగా ఉన్నత స్థాయికి ఎదిగినప్పటికీ సమాజం పట్ల బాధ్యతను మరువరాదని మంత్రి అన్నారు. చదువుతో పాటు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వాలు, నాయకత్వాలు శాశ్వతం కావని, ప్రజలకు నిరంతరం సేవలందించేలా వ్యవస్థలను బలోపేతం చేయడమే ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. వైద్య విద్య పూర్తయిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావచ్చని, సమాజ సేవ ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ,సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను మంత్రి పంపిణీ చేశారు. సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 700 మంది రోగులకు నెలకు ఒక కిట్ చొప్పున వరుసగా 6 నెలల పాటు ఉచితంగా పోషకాహార కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, ఇతర సంస్థల సహకారం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకరావు, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, హెటిరో ఫౌండేషన్ ప్రతినిధి సుధాకర్, మెడికల్ కళాశాల విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీకు నీ తమ్ముళ్లకు ఆస్తులు ఎలా వచ్చాయి

జూబ్లిహిల్స్ లో ప్యాలెస్, నీ తమ్ముళ్లకు ఏరో స్పేస్ కంపెనీలు ఎలా వచ్చాయో చెప్పగలవా అంటూ ప్రశ్నించారు. నువ్వు అధికారంలోకి వచ్చిన తర్వాత మీ బాబాయి ఎందుకు చనిపోయాడో చెప్పాలని కేటీఆర్ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. దళితులు మీద ఎక్కడలేని కురిపిస్తున్నారని.. ఒక దళిత్ అయితే విమోచన అయిపోయి ప్రసాద్ గారినో, భట్టి గారినో శాసన సభలో ముఖ్యమంత్రిగా ప్రకటిస్తారని అనుకున్నా న ని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నిజంగా దళితుల పైన ప్రేమ ఉంటే దళిత డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలన్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో వివరాలు ఉన్నాయి. అదే విధంగా కేసీఆర్ దళిత బంధు రూ.10 లక్షలు ఇస్తాను అంటే రూ.12 లక్షలు ఇస్తానని కోతలు కోసారని ఆరోపించారు. ఇలాంటివి ఏమీ చేయకుండా నోటికి వచ్చినట్లు శిఖర సమానుడైన కేసీఆర్ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు శతజయంతి వేడుకలు అన్నట్లుగా ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవా చేశారు. తన తండ్రి ఎన్నికల అఫిడ విట్‌లో తన ఆస్తి, భూముల వివరాలను పొందుపర్చారని చెప్పారు. వాటిని ఒకసారి చూసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. కేవలం డిగ్రీ మాత్రమే చదివిన రేవంత్ రెడ్డికి ఇన్ని వేల ఎకరాల భూమి, ఆస్తులు, కుటుంబ సభ్యుల పేరుతో కంపెనీలు ఎలా వచ్చాయో చెప్పగలరా అంటూ ప్రశ్నించారు కేటీఆర్. తమ పార్టీ నేతలపై ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు చేస్తే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన!

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగంలో ఓరుగల్లు జిల్లా వాసులకు తీపి కబురు చెప్పారు. త్వరలోనే నిరుపేదలకు అందుబాటులోకి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తీసుకురానున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్లో 2018 పడకలతో బ్రహ్మాండమైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను త్వరలోనే పేదలకు అందుబాటులోకి తీసుకు వస్తామని అన్నారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి మాత్రమే కాదు రాష్ట్రంలో కొత్తగా గోషా మహల్ ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. టిమ్స్ అల్వాల్, టిమ్స్ ఎల్బీ నగర్ కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సనత్ నగర్ లో మల్లి చెన్నారెడ్డి టిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ని ప్రారంభించుకున్నామన్నారు. నిరుపేదలకు అత్యాధునిక వైద్య సేవలు అందించటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో వరంగల్ జిల్లా వాసుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఇప్పటికే వరంగల్ లో ఎంజీఎం ఆస్పత్రి అందుబాటులో ఉంది. అయినప్పటికీ ఎమర్జెన్సీ కేసులు హైదరాబాద్ కు వెళ్లక తప్పని పరిస్థితి ఉంది. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణలో మరో మైలురాయి పడినట్లు అవుతుంది. మొత్తం 1371 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి పూర్తవుతుందని, అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు మొత్తం 24 అంతస్తులతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో, 2018 బెడ్ ల సామర్థ్యంతో వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులోకి రానుంది. "శ్రీ =ముఃు వినాయక మండపాలకు అదిరిపోయే ఆఫర్.. అలా నిమజ్జనం చేస్తే రూ.10,116 నగదు పురస్కారం! 35 ఆపరేషన్ థియేటర్లు, వైద్య సిబ్బందికి నివాస వసతి, పేషెంట్ తో పాటు వచ్చే అటెండెన్స్ కోసం ధర్మశాల గదులు అన్ని ఇందులో ఏర్పాటు చేస్తున్నారు. అక్టోబర్ నాటికి పనులన్నింటినీ పూర్తిచేసి, నవంబర్ నెలలో ట్రయల్ రన్ నిర్వహించి డిసెంబర్ 2026 లో వైద్య సేవలను అందించడం కోసం సిద్ధం చేయనున్నారు. ఇదే విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేడు ప్రకటించారు.

ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం పెద్దపీట

హైదరాబాద్, సెప్టెంబర్ 16(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంటల వైవిధ్యీకరణలో భాగంగా ఉద్యాన పంటల సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం శాసనసభలో ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో వివిధ పథకాల కింద అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని మంత్రి తెలిపారు. పండ్లు, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర పంటల వైపు రైతులను మళ్లించేందుకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉద్యాన పంటల సాగు విస్తరణకు అవసరమైన మొక్కలు, ఎరువులు, మల్చింగ్, షేడ్‌నెట్, ఫామ్‌పాండ్స్, శీతల గిడ్డంగులు, శాశ్వత పందిళ్లు, బిందు, తుంపర సేద్యం వంటి సదుపాయాలను నిబంధనల ప్రకారం 40 శాతం నుంచి 90 శాతం వరకు రాయితీపై అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. 2026--27లో మొక్కలు, మల్చింగ్, షేడ్‌నెట్, కోత అనంతర నిర్వహణ సదుపాయాలు, శీతల గిడ్డంగులు, ఉద్యాన యాంత్రీకరణ, శాశ్వత పందిళ్ల కోసం రూ.150 కోట్లు, బిందు, తుంపర సేద్యం కోసం రూ.243 కోట్లు, ఆయిల్‌పామ్ అభివృద్ధికి రూ.261 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం 88,282 మంది రైతులు 3.20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని మంత్రి తెలిపారు. పీవీజూ-ల్లా పథకం కింద 2021--22 నుంచి ఇప్పటివరకు 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టి తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. 2023 డిసెంబర్ నుంచి 1.37 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగును విస్తరించామని చెప్పారు. 2026--27 సంవత్సరానికి 85 వేల ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 29,053 ఎకరాల్లో మొక్కలు నాటినట్లు మంత్రి వెల్లడించారు. సాంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్‌కు ఉన్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పంటల వైవిధ్యీకరణలో భాగంగా ప్రభుత్వం ఈ పంటను ప్రోత్సహిస్తోందన్నారు. రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించేందుకు మొక్కలు, డ్రిప్, మొదటి నాలుగేళ్లకు ఎరువులు, అంతర పంటల సాగు తదితరాలకు కలిపి ఎకరానికి రూ.46,250 వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. ఫామ్‌పాండ్స్, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను కూడా రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు. ఆయిల్‌పామ్ చట్టం--1993 ప్రకారం ఫ్యాక్టరీ జోన్ కేటాయించిన ప్రతి ఆయిల్‌పామ్ కంపెనీ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రతి నెలా ఆయిల్‌పామ్ గెలలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.24,025 ధర ఉందన్నారు. కనీస హామీ ధర (వీజీఎ) ప్రకటించాల్సింది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని, అయినప్పటికీ రైతులకు మరింత భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని వీజీఎ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట, అప్పారావుపేట, సిద్దిపేటలో, గోద్రెజ్ ఆధ్వర్యంలో అంజనాపురంలో మిల్లులు పనిచేస్తున్నాయని చెప్పారు. మరో ఆరు మిల్లుల నిర్మాణ పనులు కల్లూరుగూడెం, ఇంచెర్ల, పెద్దరాతు, రేగోండ/బిస్సపాక, యాచారం, శంకరంరెడ్డిపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదికి ఇవి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో రిఫైనరీ, ఆధునిక ప్యాకేజింగ్ కేంద్రం ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. మిల్లుల ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఒక ఫ్యాక్టరీ నిరంతరాయంగా పనిచేయాలంటే కనీసం 10 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట హార్వెస్టింగ్ దశకు రావాల్సి ఉంటుందని వివరించారు. ఇప్పటికే పలు ఫ్యాక్టరీలకు అనుమతులు ఇచ్చి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అన్ని ఉమ్మడి జిల్లాల్లో మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ములుగు, భూపాలపల్లి ప్రాంతాల్లో ఇప్పటికే ఫ్యాక్టరీల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామని, జనగామ, మహబూబాబాద్ ప్రాంతాల్లో కూడా ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తున్నందున అక్కడ అదనపు ప్రాసెసింగ్ సదుపాయాల ఏర్పాటుపై దృష్టి సారిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆరు నెలల్లో ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో కనీసం 10--15 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరించేలా రైతులను ప్రోత్సహిస్తే అక్కడే ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. ఆయిల్‌పామ్‌కు మార్కెటింగ్ సమస్య ఉండదని మంత్రి తెలిపారు. పంట కొనుగోలు కోసం ప్రాసెసింగ్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, కోతుల బెడద, అడవి జంతువుల వల్ల కలిగే ఇబ్బందులు కూడా ఆయిల్‌పామ్ సాగుతో తగ్గుతాయని చెప్పారు. ఆయిల్‌పామ్ పంట ఎగుమతులకు కూడా అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, బీసీలు, చిన్నకారు రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం వరకు సబ్సిడీలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మల్చింగ్, షేడ్‌నెట్, డ్రిప్, స్ప్రింక్లర్ తదితర ఉద్యాన సదుపాయాలకు ప్రభుత్వం రాయితీలు అందిస్తోందన్నారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుని ఈ సంవత్సరం సుమారు రూ.1,000 కోట్లతో ఉద్యాన పంటల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను దశలవారీగా అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఫామ్‌పాండ్ల ఏర్పాటుకు కూడా సబ్సిడీ అందిస్తున్నామని, ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు ఉచితంగా ఫామ్‌పాండ్స్ తవ్వుకునే అవకాశం ఉందన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్‌పామ్ పంట వరి తో పోలిస్తే తక్కువ నీరు అవసరమవుతుందని, మొక్క నాటిన తర్వాత సుమారు 40 సంవత్సరాల వరకు దిగుబడి అందించే అవకాశం ఉన్నందున రైతులు ఈ పంట వైపు దృష్టి సారించాలని మంత్రి కోరారు. జుక్కల్ నియోజకవర్గంలో బొప్పాయి మార్కెట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కోరిన అంశంపై మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం అక్కడ సుమారు 36 ఎకరాల్లో మాత్రమే బొప్పాయి సాగు జరుగుతున్నందున తక్షణం ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేసే అవకాశం లేదని తెలిపారు. అయితే సాగు విస్తీర్ణం పెరిగి, మార్కెట్ అవసరం ఏర్పడితే తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పొడు వ్యవసాయం చేస్తున్న రైతులకు కూడా సోలార్ వ్యవస్థ వైపు మళ్లించి, భవిష్యత్తులో ఉద్యాన పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన అని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌కు సమీప ప్రాంతాల్లో పండే ఉద్యాన పంటలను ఎగుమతి చేసే అవకాశాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తరణతో రైతుల ఆదాయాన్ని పెంచడం, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం, ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేయడం, మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ఉద్యాన రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

గ్లోబల్ సెమీ కండక్టర్ తయారీ హబ్‌గా భారత్

లాజిస్టిక్స్ రంగాన్ని మెరుగుపరచడమే కాకుండా తయారీ రంగానికి కొత్త ఊపు ఇస్తాయని వివరించారు. సెమీకండక్టర్ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. భారత చిప్ పరిశ్రమ వేగంగా పుంజుకుంటోందని, త్వరలోనే 'భారత్ చిప్స్ ప్రపంచానికి వెళ్లాయన్న వాస్తవరూపం దాల్చనుందని ధీమా వ్యక్తంచేశారు. ఇటీవలే ఒక ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ భారత్‌కు సావరిన్ రేటింగ్ అప్‌గ్రేడ్ ఇవ్వడం కూడా భారత ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ప్రపంచ విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. భారత్ అధ్యక్షతన జరిగిన బ్రిక్స్ సదస్సులో ఏకాభిప్రాయంతో న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించడం కూడా అంతర్జాతీయంగా మన దేశానికి ఉన్న ఆమోదాన్ని స్పష్టం చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. 'సెమీకాన్ 2.0' కార్యక్రమం ద్వారా దేశంలో సెమీకండక్టర్ల పర్యావరణ వ్యవస్థను ఆరు కీలక స్తంభాలపై నిర్మిస్తున్నామని తెలిపారు. చిప్ డిజైన్, యంత్రాలు-ముడి పదార్థాలు, ఫ్యాబ్‌లు, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, నైపుణ్యాభివృద్ధి ఇందులో భాగమని వివరించారు. సెమీకండక్టర్ కార్యక్రమంలో భాగంగా తొలి దశలో 105కు పైగా స్టార్టప్‌లు పాల్గొన్నాయని, వాటిలో 20 స్టార్టప్‌లు వెంచర్ క్యాపిటల్ ఫండింగ్ ద్వారా రూ.800 కోట్ల నిధులను సమీకరించాయని మంత్రి వెల్లడించారు.

22ఎ పాపం కాంగ్రెస్‌ది కాదు

భూ దోపిడిపై విచారణ జరుగుతుందని తెలిపారు. జ్యుడీషియల్ విచారణ జరగాలా? లేదా? అనేది సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయిస్తారన్నారు. గత ప్రభుత్వ భూ దోపిడిపై ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించడం అభినందనీయమని తెలిపారు. తెలంగాణలో అభివృద్ధి పనుల వివరాలను అధిష్ఠానానికి వివరించనున్నట్లు చెప్పారు. ఎన్నికల అఫిడవిట్‌తో అడ్డంగా దొరికిన కల్వకుంట్ల మూరా!: 'నా పదవికి మరో ఏడాది సమయముంది. మంత్రివర్గ విస్తరణ జరపాలా? లేదా? అన్నది సీఎం నిర్ణయం. రెండేళ్లలో సంస్థాగతంగా నేను సాధించిన విజయాలను అధిష్ఠానం పెద్దలకు చెప్పేందుకే ఢిల్లీకి వచ్చా. గాంధీభవన్ నుంచి పార్టీ నిర్మాణం వరకు సంస్థాగతంగా బలోపేతం చేశాం. పెండింగ్‌లో డీసీసీ, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియామకాలపై చర్చిస్తాం. విలీనంత త్వరలో డీసీసీ అధ్యక్షులను నియమిస్తాం. వివిధ కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చిస్తాం' అని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

బిఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు అప్పులే మిగిలాయి

కెసిఆర్‌కు ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఎన్నికల అఫిడవిట్ ద్వారా కల్వకుంట్ల మూరా అడ్డంగా దొరికింది. పుట్టుకతోనే కెసిఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని కెటిఆర్ అంటున్నారు. అలాంటప్పుడు అఫిడవిట్‌లో తప్పులు రాశారా? లేకుంటే ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారా? ఉద్యమకారుల త్యాగాల పునాదులపై రూ.లక్షల కోట్ల ఆస్తులు సంపాదించారు" అని పొంగులేటి ప్రశ్నించారు.

ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తాం

విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. దీంతో పాటూ 14 డిజిటల్ బోర్డులు, డైనింగ్ హాల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. స్నేహితులు, సన్నిహితుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తున్నామని.. త్వరలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23 స్కూళ్లను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు.

13 రోజులు దసరా సెలవులు

అక్టోబర్ 1 నుంచి 9 వరకు సెలవులు

విద్యాశాఖ కీలక షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ : తెలంగాణలో దసరా సెలవులపై విద్యాశాఖ బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్-1 (ఎస్ఏ-1) పరీక్షల షెడ్యూల్‌తో పాటు దసరా సెలవుల తేదీలను కూడా తాజాగా ప్రకటించింది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఎస్ఏ-1 పరీక్షలు నిర్వహించనుంది. ఆ తర్వాత అక్టోబర్ 10వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఉండనున్నాయి. అంటే ఈసారి దసరా పండగకు వరుసగా 13 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు రానున్నాయి.తెలంగాణలోని పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సమ్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా తరగతుల వారీగా వేర్వేరు సమయాలను విద్యాశాఖ కేటాయించింది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు.. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. 6, 8వ తరగతుల విద్యార్థులకు ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. 7వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుంది. 9వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

ప్రజల భద్రతే ప్రజాపాలనకు ప్రథమ ప్రాధాన్యం

ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులది కీలక పాత్ర: సీపీ డా. ఎం. రమేష్

క్రైమ్ న్యూస్, రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : ప్రజల సంక్షేమం, భద్రత, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయడమే ప్రజాపాలనకు ప్రధాన ఉద్దేశ్యమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అన్నారు. గురువారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సైబరాబాద్ పోలీస్ సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడంలో అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు మహిళలు, బాలికలు, వృద్ధులు, వలస కార్మికుల భద్రతకు సైబరాబాద్ పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, మెరుగైన పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు కూడా చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని సీపీ కోరారు. ప్రజలు--పోలీసుల మధ్య పరస్పర నమ్మకం, సహకారం బలోపేతం అయినప్పుడే సురక్షితమైన, అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం సైబరాబాద్ పోలీస్ శాఖ అంకితభావంతో నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, ఎస్‌బీ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అడిషనల్ డీసీపీ షమీర్‌తో పాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, సెప్టెంబర్17(ది క్రైమ్ న్యూస్):కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ చౌరస్తా వద్ద ప్రదాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా గురువారం సాయంత్రం కేక్ కట్ చేసి నాయకులు ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దూరదృష్టి గల మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా నిలుస్తోందని ప్రశంసిస్తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, 8వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ తోర్తి సంతోష్, కన్వీనర్ వేల్పుల నరేష్ , బుర్ర నరేష్ గౌడ్ , ముంజ ప్రశాంత్ గౌడ్ , బుర్ర మహేందర్ , ఉప్పు శేఖర్ , కర్లే వినయ్ , లింగమూర్తి , దాసం ప్రకాష్ , మనీ తదితరులు వేడుకలో పాల్గొన్నారు.

అర్హులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ

మేడ్చల్, సెప్టెంబర్ 17(ది క్రైమ్ న్యూస్) : చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్ సీనియర్ సిటిజన్ భవన ప్రాంగణంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొంతు శ్రీదేవి యాదవ్ హాజరై అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. రేషన్ కార్డుల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం కార్డులు మంజూరు చేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పొందేందుకు రేషన్ కార్డు కీలకంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. నూతన రేషన్ కార్డులు అందడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు బొడిగ రవి గౌడ్, బొడిగ ప్రభు గౌడ్, కడియాల భరత్, శంకర్ నాయక్‌తో పాటు పలువురు నాయకులు, స్థానిక పెద్దలు, కాలనీవాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఓదెలలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు.

బీజేవైఎం ఆధ్వర్యంలో సంబరాలు.

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పొత్కాపల్లి గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రజలకు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సిరిసేటి విరస్వామి, పులి కొమరయ్య, మహేందర్ రెడ్డి, తొట్ల సతీష్ యాదవ్, గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డితో పాటు వార్డు సభ్యులు అగ్గి శ్రీనివాస్, చెర్లపెల్లి రాజు, బిక్షపతి, రాపర్తి స్వామి, నీర్ల సంతోష్, అజయ్, అభిలాష్, నల్లగోని శ్రీనివాస్, రాజకుమార్, రామస్వామి, మొగిలయ్య తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

విమానం గాల్లో ఉండగా ఆస్తమా.. భారతీయుడు మృతి

విమానం గాల్లో ఉండగా ఆస్తమా రావడంతో ఓ భారతీయుడు మృతి చెందారు. కౌలాలంపూర్ నుంచి సిడ్నీకి బయల్దేరిన మలేషియా ఎయిర్‌లైన్స్ విమానంలో ఈ ఘటన చోటు చేసుకుంది. 58 ఏళ్ల ఆ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురవడంతో విమాన సిబ్బంది అత్యవసర చికిత్స అందించేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. విమానం సిడ్నీకి చేరుకున్న అనంతరం సిబ్బంది ఈ విషయాన్ని అధికారులకు తెలియజేశారు. ఘటనపై దర్యాప్తు జరుగుతోంది. అయితే మృతుడి పేరు, ఇతర వివరాలపై స్పష్టత రాలేదు. భారతీయుడని మాత్రం సంబంధిత అధికారులు వెల్లడించారు. ఆ వ్యక్తి మరణంలో ఎలాంటి అనుమాన్న?సస్పద పరిస్థితులు కనిపించలేదని తెలిపారు. ఘటనపై మలేషియా ఎయిర్‌లైన్స్ ఇంకా స్పందించలేదు.

అక్రమ నిర్మాణాలపై కొరడా

- నాగారం, రాంపల్లి, ఘట్‌కేసర్‌లో అక్రమ షెడ్లు, అదనపు అంతస్తుల కూల్చివేత

- అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు: ఏసీపీ శ్రీధర్

మేడ్చల్, సెప్టెంబర్ 17(ది క్రైమ్ న్యూస్): నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో బుధవారం అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. ఏసీపీ శ్రీధర్, టీపీబీఓ సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి నాగారం, రాంపల్లి, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ షెడ్లతో పాటు భవనాలకు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తులను గుర్తించి తొలగించారు. ఆయా ప్రాంతాల్లో నిర్మాణాల అనుమతులు, నిర్మాణ ప్రణాళికలు, నిబంధనల అమలును అధికారులు పరిశీలించారు. భవన నిర్మాణాల విషయంలో ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. నిర్మాణ పనులు ప్రారంభించే ముందు సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందాలని, మంజూరైన అనుమతులు, నిర్మాణ ప్రణాళికలకు అనుగుణంగానే నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా షెడ్లు ఏర్పాటు చేయడం, మంజూరైన నిర్మాణాలకు అదనంగా అంతస్తులు నిర్మించడం వంటి వాటిని నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తామని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భవన నిర్మాణ నిబంధనలను పాటించి, ముందస్తు అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినా, మంజూరైన అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించినా, అక్రమంగా షెడ్లు ఏర్పాటు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన నిర్మాణాలను గుర్తించి కూల్చివేయడంతో పాటు బాధ్యులపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై తనిఖీలు, కూల్చివేత చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. నిర్మాణదారులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించి అధికారులకు సహకరించాలని కోరారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధం ఐఎన్టీయూసీ

- ఐఎన్టీయూసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది

- ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి ధర్మపురి

రామగిరి, సెప్టెంబర్ 17(ది క్రైమ్ న్యూస్):- కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో జనరల్ సెక్రెటరీ జనక్‌ప్రసాద్ నాయక త్వంలో ఐఎన్‌టీయూసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం, సింగరేణి సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తోందని ఐఎన్టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ నరసింహారెడ్డి అన్నారు. ఆర్.జీ-త్రీ ఏరియా ఓసీపీ-టు లో ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎన్టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి ధర్మపురి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులతో వారి సమస్యలపై చర్చించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. వార సత్వ ఉద్యోగాల విషయంలో అభ్యర్థుల వయోపరిమితిని 35నుంచి 40సంవ త్సరాలకు పెంచామని తెలిపారు. అలాగే నైని బ్లాక్ పనుల ప్రారంభానికి సంబంధించి ఒడిశా ముఖ్యమంత్రితో చర్చించి పనులు ప్రారంభించామని తెలిపారు. త్వరలోనే కార్మికుల ఆకాంక్ష నెరవేరుస్తామని హామీ నిచ్చారు. గుర్తింపు సంఘం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి యాజమాన్యం, ప్రభు త్వంతో ఎలాంటి సంప్రదింపు చేపట్టకుండా కాలక్షేపం చేస్తోందని ఆరోపిం చారు. కార్మికుల సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రయత్నాలు.. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి మాట్లాడుతూ కార్మికుల సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన కమిటీలో తనను సభ్యుడిగా నియమించారని, త్వరలోనే కార్మికులకు సంబంధించిన విధి విధానాలను తెలియజేస్తామని చెప్పారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి మాట్లాడుతూ గతంలో పనిచేసిన కొన్ని కార్మిక సంఘాలు రాజకీయ జోక్యాన్ని తీసుకురావడం ద్వారా సింగరేణి భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చాయని విమర్శించారు. ఇప్పటికీ కొన్ని సంఘాల వేదికలపై కార్మికుల కంటే రాజకీయ నాయకులే ఎక్కువగా కనిపిస్తున్నారని అన్నారు. ఇతరులపై విమర్శలు చేసే ముందు తమ పరిస్థితిని కూడా ఒకసారి పరిశీలించుకోవాలని సూచించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం విషయంలో రాజకీయ ప్రయోజనాల కంటే కార్మికుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ఐఎన్టీయూసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాయని ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి తెలిపారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి, కేంద్ర కార్యదర్శి ఎల్లంకి రామారావు,ఆర్జీ-త్రీ ఉపాధ్యక్షుడు కొటరవీందర్‌రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు నవీన్, బిక్షానాయక్, చంద్రు, మల్లయ్య, బ్రాంచ్ కార్యదర్శులు సత్రం సమ్మయ్య, సందెల కుమార్, పీవీ గౌడ్, నాయకులు గిరవేణి కొమురయ్య, పెద్ది సమ్మయ్య, బుద్దే సదానందం, రాళ్లబండి రవీందర్, ఓడేటి చంద్రశేఖర్, వెంకన్న, నర్సింగం, నాగేపల్లి శంకర్, నెల్సన్ పాటిల్, కోటిలింగం, ఐఎన్టీయూసీ నాయకులు, కార్మికులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన యోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్

క్రైమ్ న్యూస్, రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం అంజయ్యనగర్ డివిజన్‌లో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన కోసం పోరాడిన యోధుల త్యాగాలను, వారి అమరత్వ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిజాం పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో' చారిత్రక ఘట్టాన్ని ఆయన గుర్తుచేశారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ద్వారా ఆ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం, స్వతంత్ర భారతదేశంలో విలీనం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వీరుల సేవలు చిరస్మరణీయమని రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. వారి త్యాగాల స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు వినయ్, ఓబుల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సరోజ, ఆమని, కిషన్ సింగ్, ఆత్మారం, ముకేష్‌తో పాటు పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన, ప్రధాని మోదీ జన్మదిన, విశ్వకర్మ జయంతి వేడుకలు

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్17(ది క్రైమ్ న్యూస్) : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం, దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం విశ్వకర్మ జయంతి వేడుకలను పురస్కరించుకుని హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు మరియు జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా మాజీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు, సాయుధ పోరాట యోధులకు గంగాడి కృష్ణారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ చరిత్రను, పోరాట స్ఫూర్తిని యువతకు గుర్తుచేస్తూ, దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలోని రామాయణం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అర్చన కార్యక్రమం నిర్వహించారు. సేవా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ప్రధాని మోదీ దేశానికి అందిస్తున్న సేవలను, చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు ప్రతి బూత్ లో అనేక సేవా కార్యక్రమాలు బిజెపి నాయకులు కార్యకర్తలు నిర్వహించాలని కోరారు. మోదీ ఆయురారోగ్యాలతో దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. సృష్టికర్త, శిల్పకళా దైవమైన భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకల్లో గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. వృత్తి నిపుణులు, చేతివృత్తుల వారు, కార్మికులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ శిల్పకళా ప్రవీణులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ ,తూముల శ్రీనివాస్, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు తిప్పబత్తిని రాజు ,గంట సంపత్ ,మరియు సీనియర్ నాయకులు కళ్లెపు సుధాకర్ రావు ,మెరుగు రాజిరెడ్డి, కొలిపాక శ్రీనివాస్, పోతుల సంజీవ్ ,అంకటి వాసు, మంచికట్ల మురళి, పదారి సుమన్ ,పదారి కొమురయ్య ,అజార్ పట్టణ ఉపాధ్యక్షులు యల్ల సంజీవరెడ్డి, ఇల్లందుల ప్రణీత్, ఈదులకంటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి మోర్చా అధ్యక్షులు ఎర్ర శ్రీధర్ ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొలిపాక వెంకటేష్ , ఎస్టీ మోర్చా అధ్యక్షులు కుతాడి కుమార స్వామి ,యువ మోర్చా అధ్యక్షులు మోటపోతుల రాకేష్, కార్యదర్శులు కొడిమ్యాల పవన్ కుమార్, గుర్రం సంతోష్ ,కొలుగూరి అనిల్, బొడిగ రాధ, కోశాధికారి క్యాష వెంకటేష్ ,సోషల్ మీడియా కన్వీనర్ దాసరి వీరన్న, కురిమిళ్ళ శ్రీధర్, బోరగాల సారయ్య , కార్యవర్గ సభ్యులు పిట్టల విజయ్, కుసుమ సమ్మయ్య, పట్టణ బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య, సబ్బని మాధవి, మొలుగురి అపర్ణ, మొలుగురి నగేష్ ,యాట రాజేష్ ఖన్నా ,గరిగే శివ కృష్ణ ,అపరాధ రమణ, తూర్పాటి శంకర్ ,తూర్పాటి రాం చంద్రం, పురాణం రాజు, తూర్పాటి ఐలయ్య, పిట్ట నర్సింగం ,పురాణం రాజు ,తూర్పాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

చరిత్రను వక్రీకరించడం జాతికి ద్రోహమే

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది ముస్లింలు కూడా చిత్రహింసలకు గురయ్యారు. షేక్ బందగీని విసునూరు రాంచంద్రారెడ్డికి చెందిన గుండాలు చంపివేశా రు. ఖాసీం రజ్వీ అనే వ్యక్తి మజ్లిస్ పార్టీని స్థాపించి హైద్రాబాద్‌ను స్వతంత్ర ముస్లిం రాజ్యంగా ప్రకటన చేసి రజాకారుల సైన్యాన్ని ఏర్పాటు చేసి మానవ రాక్షసుడి లాగ హిందు వులపైన దాడులకు పూనుకోవడం జరిగింది. వ్యతిరేకించిన ముస్లింలను కూడా నిర్దాక్షిణ్యంగా చంపించాడు. ప్రఖ్యాత జర్నలిస్టు షోయబుల్లా ఖాన్‌ను హైద్రాబాద్ నడిబజార్‌లో రజాకార్లు క్రూరంగా చంపారు. తెలంగాణ మహోజ్వల పోరాట చరిత్రకు మతం రంగు పులమడానికి ఆనాటి పోరాటంలో ఇసుమంత పాత్రలేని ఆర్ఎస్ఎస్‌గానీ, ఈనాటి బిజెపిగానీ తమ మత ఉన్మాదంతో ఓట్ల రాజకీయాల నేపథ్యంలో చరిత్రను వక్రీకరిస్తున్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న రాగా బ్రిటీష్ వారు కుట్రతో హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర దేశంగా గుర్తించారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలో ఇప్పటి తెలంగాణకు చెందిన ఎనిమిది జిల్లాలు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన బీదర్, గుల్బర్గా, రాయ్‌చూరు జిల్లాలు, మహారాష్ట్రకు చెందిన ఔరంగాబాద్, పర్భని, నాంధేడ్, బీడ్, ఒస్మానాబాద్ జిల్లాలు కలిసి ఉండేవి. హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయాలనే లక్ష్యంతో ఆనాటి ఆంధ్ర మహాసభ అధ్యక్షులు రావి నారాయణరెడ్డి, ఎఐటియుసి అధ్యక్షులు మఖ్దూం మొహిద్దీన్, సిపిఐ తెలంగాణ కార్యదర్శి బద్దం ఎల్లారెడ్డిలు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారు. నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ ప్రభువుల అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మాతృభాష కోసం, భూమికోసం, భుక్తికోసం మట్టిమనుషులు చేసిన తిరుబాటు ధిక్కార స్వరం ఆ పిలుపు. మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి 1947 సెప్టెంబర్ 11న పిలుపునివ్వడం, కమ్యూనిస్టులు, పేదప్రజలు వీరోచితంగా పోరాటం చేయడంతో భూస్వాములు హైద్రాబాద్ లాంటి నగరాలకు పలాయనం చిత్తగించడంతో నిజాం ప్రభుత్వం పూర్తిగా బలహీనపడిపోయి హైద్రాబాద్ సంస్థానం కమ్యూనిస్టులు ఆక్రమిస్తారనే భయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం నిజాం ప్రభువుతో లాలూచిపడటం వలన కేంద్ర సైన్యం కేవలం మూడు రోజుల్లోనే అనగా 1948 సెప్టెంబర్ 17న హైద్రాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయడం జరిగింది. ఈ పోరాటానికి మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరించడమంటే తెలంగాణ జాతి త్యాగాలను, పోరాట గాథలను చీకటిపొరల్లోకి నెట్టివేసి, విషపూరిత మత విద్వేషాలను ఈనాటి తరం మెదడులోకి ఎక్కించడంవలన జాతికి అపకారం జరుగుతుంది తప్పితే ఉన్నత విలువలతో కూడిన నూతన జాతి నిర్మాణం చేసుకోలేము. హైదరాబాద్ సంస్థాన రాజు ముస్లిం అయినప్పటికీ జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు ఎక్కువ శాతం హిందువులే. ప్రజలపై, పేదవర్గాలపై విరుచుకుపడి దొడ్డి కొమరయ్యను బలితీసుకున్న 40వేల ఎకరాల భూస్వామి విసునూరి రాంచంద్రారెడ్డి దౌర్జన్యానికి పరాకాష్ఠ అయిన దుష్ట మహిళ అతని తల్లి జానకమ్మ హిందువులే కదా. ఆ దాడిలో మరణించిన దొడ్డి కొమరయ్య కూడా హిందువే కదా? వరంగల్, నల్గొండ జిల్లాలో 1.50 లక్షల ఎకరాలు కలిగినటువంటి జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి గాని, లక్షఎకరాలు కలిగిన ఖమ్మం జిల్లాకు చెందిన కల్లూరి ప్రాంత కాళ్ళూరి దొరగాని హిందువులే కదా? 5 వేలు, 10వేల ఎకరాలు కలిగిన హిందూ భూస్వాములు వందలాదిమంది ఉండేవారు. వీరు నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాంను మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోశారు. మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపులు చేయడం, బతుకమ్మలు ఆడించడం, మానభంగాలు చేయడం లాంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లో హిందువులున్నారు, ముస్లిములున్నారు. అదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లిముల జీవితాలలో ఎటువంటి మార్పులేదు. తెలంగాణలో భూస్వామ్య ముస్లింలు దాదాపు 2000 కుటుంబాలు కాగా, పేద ముస్లింలు లక్షలాది మంది ఉన్నారు. అందులో 20లక్షల మంది హైదరాబాద్ నగరంలో కడుపేదరికంలో ఉండేవారు. ముస్లింలలో తలారి, షేక్ సిందులు, గ్రామసేవకులు, అతి స్వల్ప ఆదాయాలతో మెకానిక్, హోటల్లో పనిచేయడం, పంక్చర్స్ వేయడం, టైలర్లుగా, కూరగాయలు, పండ్లు అమ్ముకొనే వారుగా అతి తక్కువ ఆదాయాలతో కూడిన ముస్లింలు లక్షలాది మంది ఉండేవారు. గ్రామాలలో సెంట్ భూమి కూడా లేని వారు కూడా ఉన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది ముస్లింలు కూడా చిత్రహింసలకు గురయ్యారు. షేక్ బందగీని విసునూరు రాంచంద్రారెడ్డికి చెందిన గుండాలు చంపివేశారు.

+వశీస్త్రతీఖుజూష్ట్రఅఎ=వటవతీవఅఎవ ఖాసీం రజ్వీ అనే వ్యక్తి మజ్లిస్ పార్టీని స్థాపించి హైద్రాబాద్‌ను స్వతంత్ర ముస్లిం రాజ్యంగా ప్రకటన చేసి రజాకారుల సైన్యాన్ని ఏర్పాటు చేసి మానవ రాక్షసుడి లాగ హిందువులపైన దాడులకు పూనుకోవడం జరిగింది. వ్యతిరేకించిన ముస్లింలను కూడా నిర్దాక్షిణ్యంగా చంపించాడు. ప్రఖ్యాత జర్నలిస్టు షోయబుల్లాఖాన్‌ను హైద్రాబాద్ నడిబజార్‌లో రజాకార్లు క్రూరంగా చంపారు. తెలంగాణ మహోజ్వల పోరాట చరిత్రకు మతం రంగు పులమడానికి ఆనాటి పోరాటంలో ఇసుమంత పాత్రలేని ఆర్ఎస్ఎస్‌గానీ, ఈనాటి బిజెపిగానీ తమ మత ఉన్మాదంతో ఓట్ల రాజకీయాల నేపథ్యంలో చరిత్రను వక్రీకరిస్తున్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ్‌పరివార్లు 1925 నుంచి 1947 వరకు ఏనాడూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన లేదు. అదే విధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో ఆర్ఎస్ఎస్ కనీస పాత్ర కూడా లేదు. నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై మూడు రంగుల జాతీయ పతాక ఆవిష్కరణకు కూడా 2001 జనవరి 26 వరకు ఆర్ఎస్ఎస్ పెద్దలు ఏనాడూ అంగీకరించలేదు. నిజాం రాక్షస ప్రభుత్వాన్ని అంతమొందించడానికి సాగుతున్న రైతాంగ పోరాటాన్ని నివారించడానికి భారత యూనియన్ సైన్యాలు 1948 సెప్టెంబరు 13న హైదరాబాద్ చేరుకోవడం, సెప్టెంబర్ 17న విలీనం చేస్తున్నట్లు నవాబు ప్రకటించడం జరిగింది. అయితే, అప్పటి వరకు స్వాతంత్ర్యం కోసం ప్రజలను సమాయత్తపరిచి, సంస్థాన విలీన ప్రక్రియను సులభతరం చేసిన కమ్యూనిస్టులపైనే నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తుపాకులు ఎక్కుపెట్టించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మరణించిన 4000 మందిలో తెలంగాణ విలీనానికి ముందు అతి కొద్దిమంది కమ్యూనిస్టులు చనిపోగా, విలీనం తరువాత కాంగ్రెస్ నాయకత్వంలోని పటేల్ సైన్యం చేతుల్లో దాదాపు 3000 మందికి పైగా చంపబడ్డారు. కుచ్చుటోపీలు ధరించిన దొరలు ఖద్దర్ టోపీలతో కొత్త అవతారాలతో గ్రామాలలో తిరిగి ప్రవేశించారు. కమూనిస్టులు పేదలకు పంచిన 10లక్షల ఎకరాల భూములను భూస్వాములకు తిరిగి అప్పజెప్పడానికి, కమ్యూనిస్టుల ఊచకోతకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటాన్ని కొనసాగించింది. చివరకు పలు కోణాలలో చర్చించి 1951 మేలో దానిని విరమించింది. జతీఅఎనెవ 1952 నాటికి కమ్యూనిస్ట్ నాయకులు ఎక్కువ మంది జైళ్లలో ఉండటం వలన, ఓటర్ లిస్టులో పేర్లు నమోదు కానందువలన అభ్యర్థులు దొరకని కారణంతో అన్ని స్థానాలకు పోటీ చేయలేకపోయాం. అప్పటికీ పార్టీపైన నిషేధం తొలగలేదు. దాని వలన పిడిఎఫ్ (పీపుల్ డెమోక్రటిక్ ఫ్రంట్) పేరుతో పోటీ చేసిన కమ్యూనిస్టు పార్టీకి 36 సీట్లు రాగా, కాంగ్రెస్‌కు అన్ని స్థానాలలో పోటీ చేసి కేవలం 38 స్థానాలు మాత్రమే రావడం జరిగింది. అలాగే ఆనాడు ఆంధ్రప్రదేశ్ అనగా ఆంధ్ర, రాయలసీమ మద్రాస్ రాష్ట్రంలో ఉండేవి. ఇటు తెలంగాణ ఉద్యమం ప్రభావం, అటు ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్టు స్ఫూర్తితో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో సిపిఐ అత్యధికంగా 49 స్థానాలను గెలుపొందడం, కాంగ్రెస్ 47 స్థానాలకు కుదించడం జరిగింది. ఆ విధంగా 1952లో మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రాంతమై ఆంధ్రప్రదేశ్‌లో సిపిఐ అత్యధిక స్థానాలు పొందింది. సిపిఐ మొదటిసారి అధికారంలోకి వచ్చే అవకాశం కలిగింది. కానీ కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలను కలుపుకొని రాజగోపాలచారి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావడం జరిగింది. 1953లో పొట్టి శ్రీరాములు త్యాగంతో ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరువాత ఎక్కువ స్థానాలు కలిగిన సిపిఐకి మరోసారి అధికారం పొందే అవకాశం వచ్చి, ఆనాటి అసెంబ్లీలో కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా ఉన్న తరిమెల నాగిరెడ్డి ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితులు ఉన్నాయి.

+వశీస్త్రతీఖుజూష్ట్రఅఎ=వటవతీవఅఎవ కానీ పి.వి.జి.రాజు నాయకత్వంలోని సోషలిస్టు పార్టీ, ఎన్.జి. రంగ నాయకత్వంలోని కృషికార్ లోక్ పార్టీ, ప్రకాశం పంతులు నాయకత్వంలోని ప్రజా పార్టీలు కలిసి కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రాకుండా చేయడంలో విజయవంతమైయ్యాయి. అప్పుడు ప్రకాశం పంతులుని ముఖ్యమంత్రిగా ఆ పార్టీలు ఎన్నుకున్నాయి. తెలంగాణ ఉద్యమ ప్రభావం రెండు రాష్ట్రాల ఎన్నికలలో ఎంతగా ఉన్నదో అర్థమవుతున్నది. రెండు తెలుగు మాట్లాడే ప్రాంతాలలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చే అవకాశం ఆనాడే కలిగింది. అలాగే నల్లగొండ లోక్‌సభ స్థానంలో రావి నారాయణరెడ్డికి నాడు భారత దేశవ్యాప్తంగా అమితమైన ఆదరణ కలిగిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కంటే ఎక్కువ మెజారిటీ లభించడం ద్వారా తెలంగాణ ప్రజలు కమ్యూనిస్టులను ఎంతగా ఆదరించారో అర్థం చేసుకోవచ్చు. సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉండి, నేడు కర్నాటకలో భాగమైన కల్యాణ కర్నాటక, మరఠ్వాడా ప్రాంతాలలో హైదరాబాద్ విలీన దినోత్సవాలను ప్రభుత్వాలే ఎప్పటినుండో నిర్వహిస్తున్నాయి. తెలంగాణ విలీనాన్ని అధికారికంగా జరపడం లేదని సమైక్య రాష్ట్రం లోని ప్రభుత్వాలను దుమ్మెత్తిపోసిన అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ 2021 సంవత్సరం నుండి సమైక్యతా దినోత్సవం పేరుతో తెలంగాణ వీర చరిత్రను కనుమరుగయ్యేలా చేశారు. ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా విలీన దినోత్సవాన్ని అధికారికంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉన్నది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా అన్ని నియోజక వర్గాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో జరుపుతామని ప్రకటించారు. ఇది కొంతమేరకు స్వాగతించవలసిన విషయమే అయినప్పటికి సాయుధ పోరాటానికి తగిన గౌరవం ఈ ప్రకటనలో లేదని అనిపిస్తుంది. సాయుధ పోరాట విలీన, స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆ పేరుతో ధైర్యంగా ఎందుకు జరపలేకపోతున్నారో, అరకొరగా అర్థమనస్సుతో ఎందుకు జరుపుతున్నారో సమాధానం చెప్పాలి

బ్రిక్స్ ప్రకటనలకే పరిమితం కారాదు

ప్రస్తుతం ప్రపంచంలో భౌగోళిక, రాజకీయ విభేదాలు, ఘర్షణలు పెరుగుతున్న సమయంలో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి భారత్ ఎంతో సమర్థవంతమైన ఆతిథ్యం ఇచ్చింది. ఈ కూటమి లోని దేశాల మధ్య అనేక అంతర్గత విభేదాలు ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న రెండు ప్రధాన యుద్ధాల్లో ఒక దేశం బాధిత దేశం కాగా, మరొక దేశం యుద్ధానికి కారణమైన దేశంగా బ్రిక్స్‌లోనే ఉండటం గమనార్హం. అయినప్పటికీ ప్రధాని మోడీ తన ప్రత్యేకమైన వ్యక్తిగత దౌత్యశైలితో ఈ విభేదాలను సర్దుబాటు చేసి సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించ గలిగారు. పశ్చిమాసియా పరిస్థితిపై సభ్యదేశాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, సంయమనం పాటించడం, పౌరుల రక్షణ, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, దౌత్యపరమైన పరిష్కారాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అణుభద్రతను కాపాడడం వంటి అంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. 11 దేశాలు, 10 భాగస్వామ్య దేశాలు కలిసి సంయుక్త ప్రకటనపై సంతకం చేయడం దౌత్యపరమైన విజయంగా పరిగణించవచ్చు. ఈ ప్రకటన ద్వారా బ్రిక్స్ తన ప్రపంచ పాలనా వ్యవస్థను మార్చడంలో మరింత పాత్ర పోషించాలన్న లక్ష్యాన్ని, గ్లోబల్ సౌత్ దేశాల గొంతుకను బలపరచాలనే ఉద్దేశాన్ని మరోసారి స్పష్టం చేయగలిగింది. అలాగే ఆర్థిక వ్యవహారాలు, వాణిజ్యం, సాంకేతికత అభివృద్ధి వంటి రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింతగా పెంచాలని బ్రిక్స్ సంకల్పించింది. కానీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న యుద్ధాలను, ముఖ్యంగా తూర్పు ప్రాంతాలకు సాధారణ సముద్రమార్గాల ద్వారా చమురు, సహజ వాయువు, వస్తువులు, ఇతర సరకుల స్వేచ్ఛాయుత రవాణాపై ఆధారపడిన దేశాలను ప్రభావితం చేస్తున్న యుద్ధాలను ఈ సంయుక్త ప్రకటన పూర్తిగా ఖండించాల్సినంత స్థాయిలో ఖండించలేదు. దీనికి కారణం రష్యా బ్రిక్స్ లోని ముఖ్య సభ్యదేశాల్లో ఒకటి కావడం. అలాగే 2022 లో రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన తరువాత రష్యా అధ్యక్షుడు పుతిన్ తొలిసారిగా బ్రిక్స్ సదస్సుకు హాజరు కావడం కూడా మరో కారణం. చైనాతో ద్వైపాక్షిక సంబంధాలను చక్కదిద్దుకోవడంలో భారత్ ఇంకా తగినంతంగా ముందడుగు వేయలేదని చెప్పవచ్చు. చైనాతో అన్ని రంగాల్లో సంబంధాలను అభివృద్ధి చేయడానికే ప్రాధాన్యం ఇవ్వాలా లేక వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసి) వద్ద శాంతి, ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వాలా అనే విషయంలో రెండు దేశాల మధ్య ఇప్పటికీ ప్రాథమికంగా అభిప్రాయ భేదం కొనసాగుతోంది. ఈ సదస్సులో అంతర్జాతీయంగా వాణిజ్యరంగానికి సంబంధించి కొన్ని అవకాశాలు వచ్చినా బ్రిక్స్ దేశాలతో వాణిజ్యంలో ఉన్న లోటును తగ్గించడంపై భారత్ తగినంత శ్రద్ధ చూపించలేకపోయింది. సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడంపైనే దృష్టి కేంద్రీకరించడంతో కొన్ని అవకాశాలు కోల్పోయాయి. అయితే ఇక్కడ ప్రధాన ప్రశ్న ఏమిటంటే విభిన్న అభిప్రాయాలు, ప్రయోజనాలు కలిగిన దేశాలతో కూడిన బ్రిక్స్ తన సమష్టి ఆర్థిక, రాజకీయ బలాన్ని వ్యూహాత్మక సామర్థ్యంగా మార్చగలదా? సభ్యదేశాలన్నీ ఒకే విధమైన రాజకీయ అభిప్రాయాలను కలిగి ఉండాలని బలవంతం చేయకుండా ఇది సాధ్యమా అనేది ముఖ్యమైన విషయం. దేశాల మధ్య జరిగే అంతర్జాతీయ చెల్లింపులు, స్థానిక కరెన్సీల వినియోగాన్ని పెంచడం, అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం, పెట్టుబడి వేదికలు, బీమా, ఆర్థిక భద్రతా వ్యవస్థలు, ఇవన్నీ కేవలం ఆలోచనలకే పరిమితం కాకుండా ఆచరణ లోకి తీసుకు రావడం ఇప్పుడు అవసరం. బ్రిక్స్‌దేశాలకు కృత్రిమ మేధస్సు (ఎఐ), సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలు, సైబర్ భద్రత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ), అలాగే సాంకేతిక ప్రమాణాల రూపకల్పన వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునే అవకాశం ఉంది. అయితే ఇది పరస్పరం పోటీపడే సాంకేతిక విభాగాలు లేదా వ్యవస్థలను సృష్టించుకుండా ఉండాలి. ఇదే విధమైన విధానం ఆరోగ్యం, ఆహారం, ఇంధన భద్రతకు కూడా వర్తిస్తుంది. ఈ కూటమికి బలమైన పర్యవేక్షణ వ్యవస్థలు, వైద్యసరఫరా గొలుసులు, వ్యవసాయ సహకారం, వస్తువుల ధరలు, ఇంధన ధరల్లో వచ్చే అకస్మాత్తు మార్పుల ప్రభావాన్ని తగ్గించే విధానాలు అమలు చేసే స్థాయి ఉంది. ఇవన్నీ పౌరులకు ప్రత్యక్షంగా ప్రయోజనాలను అందించగల రంగాలు. ఇక్కడ మరో ముఖ్యమైన చైనా, భారత్, రష్యా కలిసి ఈ వేదికలో ఒక కూటమిగా ఉన్న నేపథ్యంలో, ప్రస్తుత ప్రపంచ వ్యవస్థలో ఎక్కువ భాగం నిర్ణయాధికారం ఇప్పటికీ పాశ్చాత్య దేశాల ఆధిపత్యం లోనే ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ప్రపంచ వ్యవస్థపై ఆధిపత్యం చెలాయించేందుకు ట్రంప్ ఏకపక్షంగా, విచక్షణా రహితంగా సుంకాలు, ఆంక్షలు విధించడంపై అసంతృప్తి రేగుతోంది. అయినా పాశ్చాత్య దేశాలకు వ్యతిరేకంగా నిలబడటం మాత్రమే లక్ష్యంగా పెట్టుకుంటే బ్రిక్స్ సమర్థవంతమైన సంస్థగా అభివృద్ధి చెందలేదు. ప్రపంచం మరింత బహుళ ధ్రువాలుగా మారినప్పటికీ, అది మరింత స్థిరంగా, ప్రాతినిధ్య పూర్వకంగా, సమస్యలను పరిష్కరించగల సామర్థ్యంతో ఉండగలదని నిరూపించడం ద్వారానే బ్రిక్స్ తన ప్రభావాన్ని పెంచుకోగలదు. బ్రిక్స్ ఇకపై కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, గ్లోబల్ సౌత్ దేశాల సమష్టి బలాన్ని సామర్థ్యాలను స్పష్టమైన ఫలితాలుగా మార్చగలగాలి. అలా చేయగలిగితే ప్రపంచ పాలనా వ్యవస్థను మార్చడంలో ప్రభావం చూపడమే కాకుండా, బ్రిక్స్‌పై ప్రపంచానికి ఉన్న విశ్వసనీయతను కూడా మరింత బలోపేతం చేయగలదు.

ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై కూలీలపైకి దూసుకెళ్లిన కారు.. ఇద్దరు మృతి

హరియాణాలోని గుర్గావ్ పట్టణానికి సమీపంలో ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన ఒక కారు ఢీకొనడంతో ఇద్దరు కార్మికులు మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి 2.30 గంటల తర్వాత గుర్గావ్ ఫ్లై ఓవర్ కింద, న్యూపాలం విహార్ పరిధిలోని శ్రీరామ్ చౌక్ వద్ద జరిగింది. ఘటన జరిగిన సమయంలో నలుగురు కూలీలు ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై ఉన్న ఫ్లై ఓవర్ కింద ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. గ్రిల్స్ ఏర్పాటు చేసే పనిలో ఉన్న కార్మికులపైకి అతివేగంగా వచ్చిన ఒక కారు దూసుకెళ్లింది. కారు వేగంగా వస్తుండటం చూసిన కార్మికులు ఆ గ్రిల్స్ సమీపం నుంచి పక్కకు దూకేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ కారు వారిని ఢీకొంది. ఈ ఘటనలో కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. నలుగురిలో ఇద్దరు కార్మికులు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా కారు నడిపింది 20 ఏళ్ల వేదాన్ ఖన్నగా గుర్తించారు. ఈ ప్రమాదంలో అతడికి కూడా గాయాలయ్యాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుల్ని స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మరో ఇద్దరి మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదం జరిగినప్పుడు కారు వేగం ఎంతగా ఉందంటే.. కారు నుజ్జునుజ్జయింది. కారు డ్రైవర్ వేదాన్ కూడా స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇకపై మెడికల్ స్టోర్లలో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరి..

కేంద్ర ప్రతిపాదన.. ఎందుకంటే

దేశంలోని మెడికల్ స్టోర్లలో ఇకపై సీసీటీవీ కెమెరాలు తప్పనిసరి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రతిపాదన చేసింది. ఇందుకోసం ఇప్పటికే ఉన్న డ్రగ్స్ రూల్స్, 1945 చట్టంలోని రూల్ 65కు సవరణలు చేయాలని ప్రతిపాదించింది. సెప్టెంబర్ 8న దీనిపై డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేసింది. మెడికల్ షాపుల్లో ప్రిస్క్రిప్షన్ డ్రగ్స్ మాత్రమే అమ్మేలా చూడాలనే ఉద్దేశంతో కేంద్రం ఈ ప్రతిపాదన తీసుకొచ్చింది. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా రిజిష్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్స్ రాసే ప్రిస్క్రైబ్డ్ మెడిసిన్స్ మాత్రమే అమ్మేలా పర్యవేక్షించే వీలుంటుంది. డ్రగ్స్ విక్రయ చట్టం బలంగా అమలవుతుంది. డ్రగ్స్ (అమెండ్‌మెంట్) రూల్స్, 2026, సబ్ రూల్ 2ఏ పేరుతో కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ఇప్పటికే ఉన్న రూల్ 65, సబ్ రూల్ 2 తర్వాత దీన్ని ప్రతిపాదించారు. హోల్‌సేల్ సరఫరా కాకుండా ఇతర ఏ డ్రగ్స్ అయినా సరఫరా, రవాణా వంటివన్నీ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ప్రకారమే సాగాలి. అందుకోసం తప్పనిసరిగా సీసీటీవీ నిఘా వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకుంటోంది. మెడికల్ స్టోర్లలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డైన వీడియోలను కనీసం మూడు నెలలపాటు నిల్వ చేయాలి. ఇదే సమయంలో ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన రూల్స్‌పై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తెలియజేయవచ్చు.

మంచి ఆలోచనలే శ్రీరామరక్ష

తిరుమల : చెడు వ్యసనాలు వదిలి నిర్మల మనస్సుతో ఉన్నంత కాలం మనలను ఏ మలినం ఆవరించదు. ఓ రకంగా నిర్మలమైన మనస్సు ఆరోగ్యానికి హేతువు.మన మనస్సు చేసే మంచి ఆలోచనలతోనే మన దేహం కూడా అదుపులో ఉంటుంది. ఆరోగ్యంగా ఉంటుంది. చెడు ఆలోచనలను మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఇకపోతే ఇది సత్యం. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే– వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా– చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.



ఆధ్యాత్మికం

తెలంగాణ ప్రజలందరికీ ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రక దినం సెప్టెంబర్ 17

● రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ● రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

గోదావరిఖని క్రైమ్ : తెలంగాణ ప్రజలందరికీ ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రక దినం సెప్టెంబర్ 17 అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ పరిపాలన కె. శ్రీనివాస్ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, కమిషనరేట్ కార్యాలయ భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతంతో పాటు రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను ఆలపించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తెలంగాణ ప్రాంతం ప్రజాపాలనలోకి వచ్చిన సెప్టెంబర్ 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత ఉందని, ఇదే రోజున అప్పటి నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై సమగ్ర భారతదేశంలో అంతర్భాగంగా మారిందని తెలిపారు. ఈ చారిత్రక పరిణామం కోసం నాడు ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేసిన వారందరినీ ఈ సందర్భంగా గౌరవంగా స్మరించుకోవాలని, వారి త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేసేలా ప్రోత్సహించాలని సూచించారు. పోలీస్ శాఖ తరఫున ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారికి భద్రత, సౌకర్యాలు కల్పించడం, శాంతిభద్రతలను మరింత పటిష్టంగా పరిరక్షించడం తమ ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు. సెప్టెంబర్ 17 సందర్భంగా ఈ స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకుని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందిస్తూ, శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ పరిపాలన కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, ఏవో శ్రీనివాస్, ఆర్ఐలు మల్లేశం, దామోదర్, రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు, రామగుండం సీఐ కృష్ణ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సీపీఓ సిబ్బంది, వివిధ విభాగాల సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, ప్రత్యేక బృందాల సిబ్బంది పాల్గొన్నారు.

పదేండ్లలో గిరిజన సంక్షేమానికి కృషి చేసింది కేసీఆరే...

● కాంగ్రెస్‌వి మాటలు తప్ప మూడేళ్లలో చేసిందేమీ లేదు ● ఎస్టీ డిక్లరేషన్ అమలు కావాలంటే చైతన్యం రావాలే - మానిఫెస్టో రాసి సబ్బండ వర్గాలను మోసం చేసిన ఘనుడు దుద్దిళ్ల ● మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రామగిరి, సెప్టెంబర్ 17:- సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు మేలు చేసిన కేసీఆర్ ప్రభుత్వంలోని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి జరిగిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మల్హర్ మండలం దుబ్బపేట గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు కేసీఆర్ ప్రభుత్వంలోనే తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి పరిపాలన వారి చేతులకు అప్పగించిన చరిత్ర కేసీఆర్‌దని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో ఎస్టీ స్పెషల్ డెవలప్ ఫండ్ కింద 13వేల412కోట్లను కేటాయించారని, ఎస్టీ రిజర్వేషన్‌లను ఆరు నుంచి 10శాతం పెంచిన ఘనత కేసీఆర్‌దేనని వివరించారు. ఈనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటలతోనే సరిపెడుతుందని, మూడేళ్లలో చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులను అభివృద్ధి, వారి వ్యవసాయ భూములను అభివృద్ధి చేయాలని గిరి వికాసం అనే పథకాన్ని తీసుకువచ్చారని, పంట పొలాల్లో బోర్లు వేసి సాగులోకి తీసుకుచ్చారని అన్నారు. 2022 డిసెంబర్ నాటికి 19698మంది రైతులకు 56613ఎకరాల భూమిని సాగులోకి తీసుకువచ్చారని, 1682అవాసాల్లో రోడ్డు నిర్మాణాలు, నీటి సౌకర్యాలు, విదేశీ విద్య, కేసీఆర్ కిట్లు, గిరిజన యువకులకు వాహనాలు, మేడారం నాగోబా, సమ్మక్క సారలమ్మ జాతరలకు ప్రాధాన్యత ఇస్తూ ఆదివాసీల ఆత్మగౌరవ భవనాలు నిర్మాణం చేశారని తెలిపారు. 8లక్షల23వేల 780మంది రైతులకు రూ. 7350కోట్లు ఇచ్చిన చరిత్రను మర్చిపోవద్దన్నారు. పాలకుర్తి మండలంలో బామ్లానాయక్, మల్హర్ మండలంలో దుబ్బపేట, మహాముత్తారం మండలంలో ప్రేమనగర్ తండా, పలిమెల మండలంలో మోదేడులను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గిరిజన అభివృద్ధి కోసం గురుకులాలను ఏర్పాటు చేయడంతో పాటు ఐఐటీ, నీట్ కోచింగ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ ఇంత పెద్ద ఎత్తున ఎస్టీ గిరిజన ఆదివాసీల కోసం ఎంతో గొప్పగా చేస్తే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మానిఫెస్టో చైర్మన్‌గా తమను ప్రజలు నమ్మరని ఎస్టీ డిక్లరేషన్ చేసి ఒక్కటి అమలు చేయకుండా మోసం చేశాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలు, మూడు కొత్త ట్రైబల్ కార్పోరేషన్‌లు, ఐదు ఐటీడీఏలు అని చెప్పి ఇప్పటికి వాటికి అతీగతీ లేదని విమర్శించారు. కొత్తగా గిరిజన కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి గ్రాంట్ ఇస్తమన్నారని, ఎస్టీ సర్పంచ్‌లు ఉన్న పంచాయతీల్లో ప్రతి ఏటా 25లక్షలు, సమ్మక్క సారక్క గిరిజన అభివృద్ధి పథకం కింద పదోతరగతి పాసైతే 10వేలు, ఇంటర్ పాసైతే రూ. 15వేలు, డిగ్రీ పాసైతే రూ 25వేలు. పీజీ 1లక్ష. పీహెచ్‌డీకి 25లక్షలు ఇస్తమని మోసం చేసిన ఘనుడు దుద్దిళ్ల శ్రీధర్ అని అన్నారు. ఈ గిరిజన తండాకు వెళ్లినా పదేండ్లలో కేసీఆర్ చేసినవే కనుబడుతాయని, కాంగ్రెస్ పార్టీ ని అర్థం చేసుకోకపోతే మనల్నీ మోసం చేయడానికి వెనుకాడరని అన్నారు. ఎస్టీ డిక్లరేషన్‌లు అమలు కావాలంటే గిరిజనుల్లో చైతన్యం రావాలని, మహనీయులు సంత్ సేవాలాల్ మహరాజ్, కొమురం బీంలాంటి మహనీయుల పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. గిరిజనుల కోసం ఏదైనా జరిగిందంటే అది కేసీఆర్ ప్రభుత్వంలోనే అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

మట్టి గణపతితో పర్యావరణ పరిరక్షణకు చక్కటి సందేశం

● ఆకలితో ఉన్నవారి కడుపు నింపడం కూడా నిజమైన భక్తిలో భాగమే తొమ్మిది రోజుల అన్నప్రసాద వితరణ.. ● గోకుల్ నగర్ యాదవ సంఘం మట్టి గణపతిని సందర్శించిన ప్రముఖులు ● భక్తి అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం: సీఐ బుద్దే స్వామి

రామగిరి, సెప్టెంబర్ 17:- కల్వచర్ల గ్రామంలోని గోకుల్ నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి గణపతిని మంథని సీఐ బుద్దే స్వామి, రామగిరి మండల ఎస్సై శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ మహేందర్ రెడ్డి, ఏఎస్సై స్వామి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. "భక్తి అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, ఆకలితో ఉన్నవారి కడుపు నింపడం కూడా నిజమైన భక్తిలో భాగమే" అనే సేవా స్ఫూర్తితో గోకుల్ నగర్ యాదవ సంఘం చేపట్టిన తొమ్మిది రోజుల అన్నప్రసాద వితరణ కార్యక్రమం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథులను యాదవ సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి, చిరు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, మట్టి గణపతిని ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు చక్కటి సందేశాన్ని అందిస్తున్నారని అభినందించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా తొమ్మిది రోజుల పాటు భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం ద్వారా "సేవే నిజమైన పండుగ" అనే భావనను చాటుతున్నారని నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోకుల్ నగర్ యాదవ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్‌లో సీట్లు సాధించిన గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు

పెద్దపల్లి ప్రతినిధి : ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ ఫేస్ టు ద్వారా రాష్ట్రస్థాయిలో పి. బాలాజీ 1326, పి. సింధు 2889 ర్యాంకులతో ఎంబిబిఎస్ సీట్లు సాధించి పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి జూనియర్ కళాశాల కీర్తి ప్రతిష్టలు ఎగరవేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు. రానున్న రోజుల్లో విద్యతోపాటుగా వైద్యరంగంలో ఉత్తమ సేవలు అందించాలని వారు విద్యార్థులను అభినందించారు. గాయత్రి జూనియర్ కళాశాలలో సాధారణమైనటువంటి విద్యార్థులను అత్యున్నతమైనటువంటి వైద్య సేవలు అందించేటువంటి మహోన్నతమైన స్థాయికి తీర్చిదిద్ద గలిగామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా బాలాజీ, సింధు లు మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు చూపించినటువంటి మెలకువలు, సూచనలు వల్ల ఈరోజు ఎంబిబిఎస్ లో చక్కటి సీట్ సాధించగలిగామని ఆనందం వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్ లో ర్యాంక్ సాధించడం పట్ల గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సురేష్ లు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు సేవలందిస్తాం

మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం సెప్టెంబర్ 17: ప్రజా పాలన లక్ష్యాలకు అనుగుణంగా గ్రామ ప్రజలకు పారదర్శకమైన పాలన అందిస్తామని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తూ పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జోరల రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, సీనియర్ నాయకులు కర్రొల చంద్రయ్య, వార్డు సభ్యులు కాకి పరమేష్ ఆకుల వీరి బాబు, రేవెళ్ళ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

జీఎం కార్యాలయం వద్ద వెహికల్ స్టాండ్ నిర్మించాలి

ఐఎఫ్‌టీయూ నాయకులు ఏ. వెంకన్న వినతి

రామగిరి, సెప్టెంబర్ 17:- అర్జీ-త్రీ జీఎం కార్యాలయం వద్ద వెహికల్ స్టాండ్ నిర్మించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ నాయకులు ఏ. వెంకన్న గురువారం జీఎం సుంకర మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. జీఎం కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం కార్మికులు, కాంట్రాక్టర్లు, కార్మిక నాయకులు, ప్రభావిత గ్రామాల ప్రజలు, రాజకీయ నాయకులు తదితరులు నిత్యం వస్తుంటారని ఏ. వెంకన్న తెలిపారు. కార్యాలయానికి వచ్చే వారు తమ వాహనాలను ఒకే చోట నిలుపుకునేందుకు సరైన సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జీఎం కార్యాలయం వద్ద ఒక ప్రక్కన రేకులతో షెడ్డు నిర్మించి, దానిని వెహికల్ స్టాండ్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ షెడ్డు వర్షాకాలం, ఎండాకాలంతో పాటు అన్ని కాలాల్లో వాహనాల పార్కింగ్‌కు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించి కార్మికులు, ప్రజల సౌకర్యార్థం వెహికల్ షెడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ నాయకులు ఏ. వెంకన్న జీఎం సుంకర మధుసూదన్‌ను కోరారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ ...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17:- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందని తెలిపారు. కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం ప్రజాస్వామ్య పాలనలో ప్రజల సంక్షేమం, పారదర్శకత, జవాబుదారీతనం ఎంతో కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా ప్రజాపాలన వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ప్రజల భద్రతకు పోలీసుల కృషి శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి సింగరేణి రిటైర్డ్ కార్మికుడికి తీవ్ర గాయాలు

రామగిరి, సెప్టెంబర్ 17:- రామగిరి మండలం రత్నాపూర్‌లోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా పన్నూరు మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడటంతో సింగరేణి రిటైర్డ్ కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. సబితం గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు పుల్లెల శంకరయ్య అలియాస్ జక్కుల శంకరయ్య బైక్‌పై వెళ్తుండగా పన్నూరు మూల మలుపు వద్ద అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అక్కడికి చేరుకున్న మంథని సీఐ వెంటనే స్పందించి, గాయపడిన శంకరయ్యను దగ్గరుండి సింగరేణి డిస్పెన్సరీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా

మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 17: కమాన్ పూర్ మండలంలోని సమస్యలను జిల్లా కలెక్టర్ కు తీసుకెళ్లడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో సాదినేని ప్రియాంక అధ్యక్షతన కమాన్ పూర్ మండల స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు సర్పంచులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలని, చాలా గ్రామాల్లో విద్యుత్ లైన్లు లూప్‌గా ఉన్నాయని, గొల్లపల్లెలో త్రాగునీటి సమస్య ఉందని, గుండారం పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుని నియమించాలని, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, షీలారపు మల్లయ్య, జంగిలిపోచాలు, గుమ్మడి శ్రీనివాస్, పల్లె మాధవి నారాయణలు ఆయా సమస్యలను సభా దృష్టికి తీసుకువెళ్లారు, అలాగే ఆయా సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయిస్తామని వారు అన్నారు. అలాగే అధికారులు సైతం గ్రామాల్లో పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు సూచించారు. ఈ ఈ సమావేశంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ఎన్పీడీసీఎల్ సెక్షన్ అధికారి తూర్పాటి స్వామి, పశువైద్యాధికారి మురళీకృష్ణ తోపాటు ఎక్సైజ్ ఎస్సై నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు పతకంతో మెరిసిన ఆనంది

రామగిరి, సెప్టెంబర్ 17:- కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లబెల్లి ఆనందిని మరో బంగారు పథకంతో మెరిసింది. గురువారం ఇందిరా గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పాండిచ్చేరి లో జరిగిన 37 సౌత్ జోన్ ఛాంపియన్షిప్ 18 సంవత్సరాల విభాగం లో 400 మీటర్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది. తెలంగాణ తేజం కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది గతంలో కూడా నేషనల్ మేట్స్ మెడల్స్ సాధించినది గత సంవత్సరం సౌత్ జోన్ గోల్డ్ మెడల్స్ సాధించిన విషయం తెలిసిందే. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది కమాన్ పూర్ (గుండారం) ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సీఈసీ రెండో సంవత్సరం చదువుతుంది. మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి శంకర్ ల రెండవ కుమార్తె అయిన ఆనంది మొదటి నుండి పరుగు తీస్తే పతకాలు కాయం. అలాగే చదువులలో కూడా సీఈసీ మొదటి సంవత్సరములు కాలేజీ టాపర్గా నిలవడం అభినందనీయమని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు బండ సాయి శంకర్, జబ్బార్ ఖాన్ కొనియాడారు.

మహిళలను ఆర్థికంగా, పారిశ్రామికంగా శక్తివంతం చేయాలి

● మహిళలకు ఆర్థిక అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలి ● జిల్లా మహిళా సాధికారత కేంద్రం పనితీరుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి ప్రతినిధి : మహిళలను ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపిస్తూ, వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మహిళా సాధికారత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు అందిస్తున్న సేవలు, ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక సాధికారత తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక సంబంధిత అంశాలపై విస్తృత అవగాహన కల్పించడంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కీలక పాత్ర పోషించాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలు, పొదుపు, రుణాలు, ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించి, ఆయా రంగాల్లో మహిళలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించాలని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి లేదా స్వయం ఉపాధి కల్పించే వరకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు కేవలం ఉద్యోగాలు పొందే స్థాయిలో కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, ఆహార తయారీ, ఉద్యానవన ఉత్పత్తుల విలువ ఆధారిత తయారీ, సేవా రంగం తదితర రంగాల్లో మహిళలకు ఉన్న అవకాశాలను వివరించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తదితర రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తూ ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో మహిళలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో అందుబాటులో ఉన్న వీ హబ్ సేవలను మహిళా పారిశ్రామికవేత్తలు, వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడం, నైపుణ్య శిక్షణ, మార్గదర్శకత్వం, మార్కెటింగ్ తదితర అంశాల్లో అందుబాటులో ఉన్న సహాయాన్ని మహిళలకు చేరువ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువతులు, ఉద్యోగార్థులు, వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలను గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలపైగ్రామ,మండలస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. మహిళా సాధికారతకు సంబంధించిన అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, శిక్షణ, ఉపాధి, ఆర్థిక సహాయ కార్యక్రమాలను ఒకే వేదిక ద్వారా చేరువ చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళల అవసరాలను గుర్తించి, సంబంధిత శాఖలతో అనుసంధానం చేసి అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. మహిళలకు అందిస్తున్న శిక్షణ, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని, సాధించినపురోగతిని నమోదు చేయాలని సూచించారు. మహిళలు ప్రారంభించే స్వయం ఉపాధి, వ్యాపార కార్యకలాపాలు నిలదొక్కుకునేలా శిక్షణతో పాటు మార్కెటింగ్, రుణ సదుపాయాలు, ఇతర అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ఉపాధి అధికారి, ఇంటర్మీడియట్ అధికారి కల్పన ,గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ వెంకటేష్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, వీ హబ్ సమన్వయకర్త, టాస్క్ సమన్వయకర్త కౌసల్య, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు, సఖి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావంతో అట్టహాసంగా యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం నిర్వహణ

● జిల్లా కలెక్టర్‌తో కలిసి విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ -చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి ప్రతినిధి : సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, డిసిపి రాంరెడ్డి లతో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రాచీన కాలం నుంచి తమ నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజ అభివృద్ధికి విశ్వకర్మలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విరాట్ విశ్వకర్మను దైవస్వరూపంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రాచీన కాలం నుంచే విశ్వకర్మలు తమ అద్భుతమైన నైపుణ్యంతో కళలు, వృత్తులు, నిర్మాణ రంగాలకు విశిష్ట సేవలు అందించారని తెలిపారు. వారి నైపుణ్యం, కృషి, సేవలను భావితరాలకు తెలియజేసేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు. విశ్వకర్మ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

విశ్వకర్మల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

● ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, స్వీట్ల పంపిణీ: హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు

సుల్తానాబాద్, సెప్టెంబర్ 17: భారతీయ జనతా పార్టీ (బిజెపి) సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు, వైద్య సిబ్బందికి స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1950 సెప్టెంబర్ 17న జన్మించిన నరేంద్ర మోదీ సుదీర్ఘ కాలంగా నిరంతరం ప్రజాసేవలో కొనసాగుతున్నారని కొనియాడారు. 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా మొత్తం 25 సంవత్సరాల పాటు దేశానికి ఆదర్శవంతమైన పరిపాలన అందించారని గుర్తుచేశారు. ఎన్నో అద్భుతమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలులోకి తీసుకువచ్చి భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో నిలిపిన మోదీ సేవలు దేశానికి మరికొన్ని సంవత్సరాల పాటు అందాలని ఆకాంక్షించారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి వేగోలం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షులు చాతరాజు రమేష్, ఓబీసీ జిల్లా కార్యదర్శి చిట్టవేణి సదయ్య, మాజీ సర్పంచ్ లంక శంకర్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, కౌన్సిలర్ సమత కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న పాల్గొన్నారు. అలాగే కుమార్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఎగోలపు సదయ్య గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు గజబింకర్ పవన్, ఎనగందుల సతీష్, బుసారపు సంపత్, పల్లె తిరుపతి, పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు ఇనుగుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి నార్ల శ్రీనివాస్, నాయకులు పోచంపల్లి ఈశ్వర్, దేశెట్టి సాయికుమార్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కులం పేరుతో దూషించారనేది పచ్చి అబద్ధం..

కొలిపాక శ్రీనివాస్ నుండి నాకు ప్రాణహాని ఉంది - గాజుల నాగభూషణం

పెద్దపల్లి ప్రతినిధి : అరబెల్లి శారదకు చెందిన ఎకరం భూమి విక్రయ వ్యవహారంలో తాను మధ్యవర్తిగా వ్యవహరించి క్రయవిక్రయాలు పూర్తి చేయించినప్పటికీ,తనకు రావాల్సిన రూ. 5 లక్షల కమీషన్ డబ్బులు ఇవ్వకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారి కొలిపాక శ్రీనివాస్ తీవ్రంగా వేధిస్తూ మోసం చేస్తున్నారని పెద్దపల్లి విద్యానగర్‌కు చెందిన గాజుల నాగభూషణం గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్ర ఆరోపణలు చేశారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల వెంచర్ వివాదంలో ఇతరులపై అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,అయితే అలాంటి అబద్ధపు కేసుల్లో ఇరుక్కునేందుకు తాను పూర్తిగా నిరాకరించి పక్కకు తప్పుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురై తన కమీషన్ సొమ్మును ఆపేసి,నీకు రూపాయి కూడా ఇవ్వను,ఏ ఎమ్మెల్యే లేదా పోలీస్ అధికారులకు చెప్పుకుంటావో చెప్పుకో అంటూ తీవ్రంగా బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రెస్ మీట్‌లో కొందరు వ్యక్తులు పెద్దపల్లి సీఐ పై చేసిన కులం పేరుతో దూషించారనే ఆరోపణలు పూర్తి అబద్ధమని,పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, కేవలం బాధ్యులను మాత్రమే తన చాంబర్ లోపలికి రావాలని కోరారని,ఈ విషయమై సీసీటీవీ ఫుటేజ్ తనిఖీ చేసి నిజానిజాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. అయినా కానీ సీఐ పైన నాతో బలవంతగా అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,ఇందుకుగాను నేను తాను పూర్తిగా నిరాకరించానని పేర్కొన్నారు. తాను ఏ రాజకీయ పార్టీ తరపున గానీ,పోలీస్ అధికారుల తరపున గానీ రాకుండా కేవలం కూలి పని చేసుకునే సామాన్యుడిగా తనకు జరిగిన అన్యాయాన్ని వెళ్లగక్కేందుకే వచ్చానని, కమీషన్ డబ్బులు ఇవ్వకపోగా తనను చంపుతానని కొలిపాక శ్రీనివాస్, అతని అనుచరులు బహిరంగంగా బెదిరిస్తున్నందున తనకు,తన కుటుంబానికి తీవ్ర ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ,పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

-ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు

-బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్

రామగిరి, సెప్టెంబర్ 17:- రామగిరి మండలం లో బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కొండు లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పార్టీ శ్రేణులు మోడీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రపంచ ఆర్కిటెక్ విశ్వకర్మ జయంతి సందర్భంగా చేతివృత్తిని నమ్ముకొని పనిచేస్తున్న ప్రతి కార్మికునికి విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన 399 రోజులకి తెలంగాణకి నిజాం రాజుల నుండి విమోచనం కలిగి భారతదేశంలో కలిసిందన్నారు. తెలంగాణకి సర్దార్ వల్లభాయి పటేల్ కృషి వల్లనే విమోచనం కలిగిందని ఈ సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. అన్నిట్లో అనుభవజ్ఞుడైన పటేల్జీని దేశానికి తొలి ప్రధాని కావలసిన ఆ మహనీయున్నీ ఆయనకు వచ్చిన ఓట్లను చోరీ చేసి తొలి ప్రధానిగా నెహ్రూ గద్దెను ఎక్కారన్నారు. ఇది దేశంలో జరిగిన తొలి ఓటు చోరీ అని, అసలు ఓటు చోరీ సృష్టికర్తలే ఇప్పుడు ఓటు చోరీ గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. పటేల్ జి సేవలను గుర్తించిన మోడీ ప్రభుత్వం అతనికి దేశంలోనే అత్యంత పెద్దదైన విగ్రహాన్ని కట్టించింది ఆయనకి గౌరవాన్ని కల్పించిందన్నారు. దేశ సేవకై పుట్టి తన జీవితాన్నే దేశ సేవకు అంకితం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం మరియు వారి నాయకత్వంలో పనిచేయడం అదృష్టమని వారన్నారు. దేశ ప్రజలకు కాంగ్రెస్ అవినీతి పాల నుండి విముక్తి కలిగించిన మోడీ రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలకు కూడా కాంగ్రెస్ పాలన నుండి విముక్తిని కలిగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, మహిళా అధ్యక్షురాలు రోడ్డ వరలక్ష్మి, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, బీజేవైఎం అధ్యక్షుడు మైదాశీ సందీప్ కార్యదర్శి కొత్త కమలాకర్, కొప్పుల రవీందర్ రావు, యువ నాయకులు చందు, కలికోట రమణ చారి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లెల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి, సంక్షేమం

పన్నూర్ గ్రామ పంచాయతీలో ఘనంగా 'ప్రజాపాలన దినోత్సవం

ప్రజాపాలన దినోత్సవంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ చిందం మహేష్

రామగిరి, సెప్టెంబర్ 17:- రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో 'తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం' సందర్భంగాపంచాయతీ కార్యాలయ ఆవరణలో పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని నియోజకవర్గంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, వార్డు సభ్యులు స్వప్న, అరుణ, వైష్ణవి, ప్రభుత్వ పాఠశాల టీచర్ కవిత,, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, విద్యార్థులు,గ్రామస్తులు విశేషంగా పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..

రామగిరి, సెప్టెంబర్ 17:-భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను కమాన్ పూర్ మండల కేంద్రంలో గురువారం బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమాల్లో.. పెద్దపెల్లి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, సీనియర్ నాయకులు మట్ట శంకర్, మాజీ మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, మండల జనరల్ సెక్రెటరీ పెద్దపెల్లి శ్యాంసుందర్, యువ నాయకులు పంతకాని విశ్వతేజ, సీనియర్ నాయకులు భూంపెల్లి మొండయ్య, మట్ట మల్లేష్, వడ్లకొండ తిరుపతి గౌడ్, పడాల కనకయ్య, జంగపల్లి సారయ్య, సంపత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కమాన్ పూర్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

రామగిరి, సెప్టెంబర్ 17:- కమాన్ పూర్ మండలంలో ప్రజా పాలన దినోత్సవం గురువారంఘనంగా నిర్వహించారు. తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సాదినేని ప్రియాంక సబ్ స్టేషన్ లో ఏ ఈ తూర్పాటి స్వామి, వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ఏ ఎస్ ఐ ఖలీల్ ఖాన్, వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్, టిఆర్ఎస్ అధ్యక్షుడు తాడికొండ శంకర్, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, జంగిలిపోచాలు, తదితరులు మువ్వన్నెల జెండాలను శ్రీనివాస్, మల్యాల రామచంద్రన్ గౌడ్, పిల్లి శేఖర్, కిషన్ రెడ్డి, మల్యాల మహేష్, పంజా సాయి రామ్ గౌడ్, ఇక్బాల్, చిన్నారావు, చాట్ల రాయమల్లు, ఇరుగు రాళ్ల రాజు, అనవేన వేణు, తో పాటు పలువురు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

సుల్తానాబాద్, సెప్టెంబర్ 17: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రజాపాలనే ధ్యేయంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కౌన్సిల్ సభ్యులు, అధికారులు, సిబ్బందితో కలిసి అంకితభావంతో పనిచేస్తున్నామని తెలిపారు. పట్టణంలో రోడ్లవిస్తరణ, మురుగునీటి కాలువల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగు పరచడం, పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే సుల్తానాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంతటి పుష్పలత తో పాటు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు స్వరూప శేఖర్, గాజుల రాజమల్లు, సమతా కుమారు, శోభ శ్రీనివాస్, సాయి, వర ప్రదీప్, రాజు, ప్రభాకర్, శంకరమ్మ ఓదెల, శ్రావణి రాకేష్, తిరుపతి, పద్మ అబ్బయ్య గౌడ్, మంజుల రవీందర్ పాల్గొన్నారు. ఈవేడుకల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పాత్రికేయ మిత్రులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు.

రామగిరిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

రామగిరి, సెప్టెంబర్ 17:- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం రామగిరి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురష్కరించుకుని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు " ప్రజా పాలనా దినోత్సవ వేడుకల" లో భాగంగారామగిరి మండల ఎంపీడీఓ బద్రి శైలజరాణి పతకావిష్కరణ చేయడం జరిగింది. రామగిరి తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుమన్ , పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్ డాక్టర్, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో ఎంపీడీఓ శైలజరాణి సూపరింటెండెంట్ ఉమేష్,సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ ఎండీ షరీఫ్, టీఏ లు అఖిల, సుప్రియ, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు, ఎంపీడీఓ కార్యాలయ పర్యవేక్షకులు, సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

● సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి ● 2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ ● 1,40,116 కుటుంబాలకు గృహజ్యోతి ఉచిత విద్యుత్ ● రూ.141.64 కోట్ల సబ్సిడీ ● 5,982 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.135 కోట్ల ఆర్థిక సహాయం ● 48,188 మందికి ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్సలు ●రూ.120.56 కోట్ల లబ్ధి ●రూ.82 కోట్లతో నాలుగు వరుసల పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు ● ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి ప్రతినిధి : ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పారదర్శక పాలనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పెద్దపల్లి ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతం, వందేమాతరం ఆలాపనతో ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వ విప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ బలోపేతం, యువతకు ఉద్యోగాలు--నైపుణ్య శిక్షణ, విద్యా--వైద్య రంగాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తూ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి ప్రతి వర్గం అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా : జిల్లాలో 2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి 410 చౌకధరల దుకాణాల ద్వారా ప్రతి నెల 4,548 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.14 కోట్ల సబ్సిడీతో 4.74 లక్షల సిలిండర్లను 1.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ.500కే అందించామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడం ద్వారా రూ.245.27 కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటివరకు రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం : ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో జిల్లాకు మంజూరైన 7,199 ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాల పురోగతి ఆధారంగా ఇప్పటివరకు 5,982 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేశామని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత : రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు తెలిపారు. వ్యవసాయ రంగానికి 75,257 కనెక్షన్ల ద్వారా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ ఏటా రూ.101 కోట్ల సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు.ఆయిల్‌పామ్ విస్తరణలో భాగంగా ప్రస్తుత సంవత్సరం 571 ఎకరాల్లో పంటను విస్తరించామని, మొదటి సంవత్సరం తోటల ఏర్పాటుకు రూ.86.79 లక్షలు, 2, 3, 4వ సంవత్సరాల నిర్వహణకు 2,173 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటకు రూ.91.27 లక్షలు, తెలంగాణ సూక్ష్మ నీటి సేద్య పథకం కింద 567 ఎకరాలకు రూ.1.33 కోట్ల రాయితీ అందించామని వివరించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఉచిత అల్పాహారం:ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఉచిత అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇందులో భాగంగా మంథనిలో రూ.7.50 కోట్ల వ్యయంతో కేంద్రీకృత వంటశాలను ఏర్పాటు చేసిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారని చెప్పారు.హరే రామ ట్రస్టు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వంటశాల ద్వారా 694 ప్రభుత్వ పాఠశాలలు, 17 జూనియర్ కళాశాలల్లోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంగా ఉండి చదువుపై మరింత దృష్టి సారించేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తూ నంది మేడారంలో రూ.51.28 కోట్లతో 7,682 కిలోవాట్ల సోలార్ మోడల్ ప్రాజెక్టు, పీఎం సూర్య ఘర్ ద్వారా 1,517 సోలార్ కనెక్షన్లు, పీఎం--కుసుమ్ ద్వారా 9.50 మెగావాట్ల ప్రాజెక్టులకు చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ తెలిపారు. వైద్య రంగంలో మెరుగైన సేవలు : ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల లబ్ధి చేకూర్చామని ప్రభుత్వ విప్ తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల్లో 100 శాతం లక్ష్యాన్ని సాధించామని చెప్పారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 4,969 మంది మహిళలకు, అసంక్రామిక వ్యాధుల స్క్రీనింగ్‌లో 3.01 లక్షల మందికి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. 108, 102 సేవల ద్వారా 24 వేల మందికి పైగా అత్యవసర రవాణా సేవలు అందించామని చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట : గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ మొదటి దశలో సుమారు 141కిలోమీటర్ల మేర 44రహదారి పనులు చేపడుతోందని ప్రభుత్వ విప్ తెలిపారు. రూ.5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశామని చెప్పారు. పెద్దపల్లి ప్రజల చిరకాల కల బస్ డిపో :పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపోను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ప్రభుత్వ విప్ అన్నారు. బస్ డిపో నిర్మాణానికి ఆర్టీసీ రూ.8.40 కోట్లు మంజూరు చేసిందని, పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి పెద్దపల్లి ప్రజలకు బస్ డిపోను అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు. రూ.82 కోట్లతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు : పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రూ.82 కోట్లు మంజూరు చేశారని ప్రభుత్వ విప్ తెలిపారు. నాలుగు వరుసలుగా, సెంట్రల్ లైటింగ్‌తో నిర్మించనున్న ఈ బైపాస్ రోడ్డు పట్టణ ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించనుందని చెప్పారు. పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊతం : పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ టీజీఐపాస్ ద్వారా 31 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి రూ.17.75 కోట్ల పెట్టుబడులతో 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామని ప్రభుత్వ విప్ తెలిపారు.టీ--ఐడియా, టీ--ప్రైడ్ పథకాల కింద 24 పరిశ్రమలకు రూ.4.49 కోట్ల సబ్సిడీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా 29 యూనిట్లకు రూ.1.19కోట్లసబ్సిడీ అందించామని చెప్పారు.మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు మంథని మండలంలో 22ఎకరాల ప్రభుత్వ భూమిని ఫ్లగ్ అండ్ ప్లే గ్రౌండింగ్ యూనిట్ల కోసం కేటాయించామని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కృషితో కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాకు వచ్చిందని ప్రభుత్వ విప్ తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించామని చెప్పారు. ఈ పరిశ్రమతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించనుండటంతో పాటు పెద్దపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి కీలకంగా మారనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఆర్డీఓ బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, కలెక్టరేట్ ఏఓ ప్రకాశ్, ఏసీపీ జి.కృష్ణ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధితఅధికారులు,పాత్రికేయులు,తదితరులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం విలినాన్ని బిఆర్ఎస్సే అడ్డుకుంటుంది

● స్థానిక సర్పంచులకు సైతం తీర్మానాలు వద్దంటూ ఎమ్మెల్యే ఆదేశాలు ● ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ చైర్మన్ వత్తుల రఘుపతి

మహేశ్వరం సెప్టెంబర్ 17, : భారత్ ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని విలీనం చేయకుండా అడుగడుగునా అడ్డుపడుతున్నది కేవలం బిఆర్ఎస్ నాయకులే నని ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి ఆరోపించారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రం నుండి జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో డప్పు చప్పులతో భారీ ర్యాలీ (ఎఫ్ సి డి ఏ) భారత్ ఫ్యూచర్ సిటీ కార్యాలయానికి చేరుకొని మహేశ్వరం మండలాన్ని పూర్తిగా భారత్ ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా బిఆర్ఎస్ సర్పంచులు ఫ్యూచర్ సిటీలో గ్రామాలను విలీనం చేసే దిశగా తీర్మానాలు చేసి ఎఫ్ సి డి ఏ కార్యాలయంలో సమర్పించాలని ఆయన సూచించారు. లేదంటే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఆయన విమర్శించారు. స్థానికంగా కొంతమంది రాజకీయ నాయకులే కుట్ర కుతంత్రాలతో మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేయకుండా అడుగడుగునా అడ్డుపడుతూ కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేయకుండా అడ్డుపడుతున్న వారికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం నేర్పుతామని ఆయన హెచ్చరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని విలీనం చేస్తామంటే ఎందుకు ఇష్టం లేదో స్థానిక ఎమ్మెల్యే సబిత రెడ్డి ప్రజలకు బహిరంగంగా వివరించాలన్నారు. శాసనసభ సమావేశాల్లో సైతం స్థానిక ఎమ్మెల్యే ఫ్యూచర్ సిటీ కోసం అనుకూలంగా వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుపకపోవడం విడ్డూరంగా ఉందంటూ ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లల మల్లేష్ యాదవ్, మహేశ్వరం మాజీ సర్పంచ్ కూన యాదయ్య, మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్, కోళ్లపడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్, పెండ్యాల సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత మన బాధ్యత: పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామం

పన్నూర్ ప్రగతికి 'స్వచ్ఛతా హి సేవా'.. విద్యార్థులకు బహుమతులు: ఎంపీడీవో శైలజ రాణి, సర్పంచ్ చిందం మహేష్

రామగిరి, సెప్టెంబర్ 17:- రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా పన్నూర్ ప్రభుత్వ పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కస్తూర్బా విద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి రామగిరి మండల ఎంపీడీవో శైలజ రాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం "స్వచ్ఛత మన బాధ్యత -- పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామం" అనే నినాదంతో విద్యార్థులు, గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించారు. "అనంతరం ?60 ఇంకుడు గుంతల పనుల ప్రారంభం" గ్రామంలో భూగర్భ జలాలను పెంపొందించే దిశగా పన్నూరు గ్రామానికి మంజూరైన 60 ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఎంపీడీవో శైలజ రాణి, సర్పంచ్ చిందం మహేష్, ఈసీ మౌనికలు ముగ్గుపోసి ఈ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఈసీ మౌనిక, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత,ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

"సెప్టెంబర్ 17" తెలంగాణ చరిత్ర మరువని రోజు

-ఆర్జీ-1 జీఎం సుంకర మధుసూదన్

రామగిరి, సెప్టెంబర్ 17:- తెలంగాణ చరిత్రలో మరువని రోజు సెప్టెంబర్ 17 అని రామగుండం-1 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.రామగుండం-1 ఏ ఆర్జియాల ప్రాజెక్ట్ ఏరియా లో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జీఎం కార్యాలయం నందు నిర్వహించిన వేడుకల్లో రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో మరువలేని రోజు 17 సెప్టెంబర్ 1948, అది నిజాం నిరంకుశత్వం తలవంచిన, రజాకార్ల ఆగడాలు అంతమైన రోజు అని, నాటి రెండు కోట్ల మంది తెలంగాణ ప్రజల హృదయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడిన పర్వదినమని, నిజాం రాచరిక పాలన ముగిసి, హైదరాబాద్ రాజ్యం భారత ప్రభుత్వంలో కలిసిన ఆరోజు వెనుక అనేక ఘటనలు, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు మరువలేనివని అన్నారు.తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకున్నప్పుడే పూర్వీకుల త్యాగాలకు సార్థకత చేకూరుతుందని, సెప్టెంబర్ 17 తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం గా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు.సింగరేణియులుగా మనకు కేటాయించిన విధులను, బాధ్యతలను సక్రమంగా పాటిస్తూ మన తెలంగాణ రాష్ట్ర, దేశ పురోగతికి దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి , కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజీఎం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, విభాగాధిపతులు బి.సుదర్శనం, ఎస్.రవికుమార్, కె.ఐలయ్య, ఆర్.రాజేశ్వరి, ప్రశాంత్ జీవన్, ఇతర విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గడిమహల్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత యూనిఫామ్స్, షూస్ పంపిణీ

విద్యార్థులతో ముచ్చటించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ

సుల్తానాబాద్, సెప్టెంబర్ 17 : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని మూడవ వార్డు గడిమహల్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, షూస్ పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. వార్డు కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో మెప్మా ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కుట్టించిన యూనిఫామ్‌లను, షూస్‌ను సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ల బృందం క్లాస్ రూమ్‌లలోకి వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. స్కూల్‌లో విద్యాబోధన ఎలా సాగుతోంది, టీచర్లు ఎలా చదువు చెబుతున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, వార్డు కౌన్సిలర్లు స్వరూప శేఖర్, గాజుల రాజమల్లు, వరప్రసాద్, రాకేష్, శ్రావణి, మంజుల రవీందర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఉండే మాధవి, మెప్మా మేడం స్వరూప, సీఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు..

జమ్మికుంట సెప్టెంబర్ 17 : జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా జరిగాయి. కళాశాలలోని ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఫ్రెషర్స్ డే పార్టీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఇతరులను గౌరవించడం వంటి విలువలను జీవితంలో అలవర్చుకొని, సాధించే మార్కుల కంటే మంచి వ్యక్తిగా ఎదగడం ముఖ్యమని అన్నారు. తల్లిదండ్రుల, అధ్యాపకుల ఆశలకు ప్రతిరూపంగా నిలిచి, నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. ప్రతి వైఫల్యం పాఠాన్ని నేర్పుతుందని, పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పకుండా మీ సొంతమవుతుందన్నారు. కాగా, ఫ్రెషర్స్ డేని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, ఆట పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డా. కె. రాజేంద్రం, స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డా.కె. గణేష్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కెసిఆర్ అక్రమంగా దోచుకున్న భూమిని రేవంత్ రెడ్డి దళితులకు పంచుతానడం హర్షనీయం

- దళితుల జోలికొస్తే బిఆర్ఎస్ పార్టీకి పాడె కడతాం

హుజురాబాద్ సెప్టెంబర్ 17 : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అక్రమంగా దోచుకున్నటువంటి 388 ఎకరాల భూమిని వినిమిడి పంచిం దళిత కుటుంబాలకు పంచుతానని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హర్షిస్తూ హుజురాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ సందమల్ల పుష్ప-బాబు ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.తదనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీష్ రావు చేసినటువంటి వాఖ్యాలను ఖండిస్తూ డప్పు దప్పులతో కేసీఆర్ ఫామ్ హౌస్ ను ముట్టడించడానికి వెళ్లిన దళితులను అవమానపరుస్తూ దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టడం దుశ్చర్య అన్నారు. దళితులు నడిచిన ఏ భూమినైనా పసుపు నీళ్లతో శుద్ధి చేశారో అదే భూమిని దళిత కుటుంబాలకు పంచుతానని రేవంత్ రెడ్డి ప్రకటన గొప్ప విషయమని తెలిపారు. దళిత జాతిని కెసిఆర్ ఇంత అవమాన పరుస్తున్న బిఆర్ఎస్ పార్టీలో ఉన్న దళిత నాయకులు, కార్యకర్తలు నోరు విప్పకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ కంప్యూటర్ కాలంలో కూడా ఇప్పటికీ దళితులను ఇంత చిన్నచూపు చూస్తూ కించపరుస్తున్న బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర దళితులంతా ఏకమై పాడె కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సందమల్ల నరేష్, జంగ అనిల్, దుబాసి బాబు, బత్తిని రవీందర్ గౌడ్, మోరే ఉపేందర్, కెతిరి విక్రమ్‌పతి, కొలుగూరి సమ్మయ్య, ఎర్ర వంశీ, గడ్డల కార్తీక్, వరుణ్, అన్వేష్, శ్రీకాంత్, ప్రభాకర్, కీర్తన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు

తిమ్మాపూర్, సెప్టెంబర్17: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విశ్వకర్మ జెండాను ఆవిష్కరించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాన్ని సమర్పించినానంతరం స్వామి వారి చిత్ర పటాన్ని మంగళ వాయిద్యాల భజన నడుమ గ్రామంలో శోభాయాత్ర అట్టహాసంగా నిర్వహించారు. దేవతల శిల్పి అయిన విశ్వకర్మ జయంతి సందర్భంగా జయంతి ఉత్సవాన్ని ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ ప్రపంచ జనులందరికీ శాంతి చేకూరాలని సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మహాదేవ శ్రీనివాసాచారి ఆకాంక్షించారు. సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట సదానందచారి, కార్యవర్గ సభ్యులు, సంఘం ప్రతినిధులు విశ్వబ్రాహ్మణులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు.

శబ్దానికి సంకెళ్లు.. ఉపాధికి ఉరితా(డు)డా?

- మద్యం ప్రాణాలు తీస్తోంది.. నిషేధం లేదు!
- డ్రగ్స్ కబళిస్తోంది .. నిషేధం లేదు!
- పొగాకుతో నాశనం.. నిషేధం లేదు!
- కల్తీ తో రైతన్నల ఆత్మహత్యలు.. నిషేధం లేదు!
- మరి డీజేనే దొరికిందా.. మిగతావన్నీ కనిపించవా?
- నిబంధనలు పాటిస్తాం..
- మా పొట్ట కొట్టొద్దంటున్న నిర్వాహకులు
- ప్రత్యేక కథనం..

బ్యూరో,: ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన గణాంకాలు మద్యం, పొగాకు, డ్రగ్స్ వినియోగం వల్ల ప్రపంచవ్యాప్తంగా భారీగా ప్రాణనష్టం జరుగుతున్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ప్రమాదం ఉన్న వాటికి నియంత్రణలు, హెచ్చరికలు, పరిమితులు విధిస్తూ వ్యవస్థ ముందుకు సాగుతోంది. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం అంటూ హెచ్చరికలతో వేల కోట్లలో వ్యాపారాలు సాగుతూనే ఉన్నాయి. మరి పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఉత్సవాలు, ప్రచార కార్యక్రమాల్లో డీజేలు పెట్టుకుని స్వయం ఉపాధి పొందుతున్న యువతపై మాత్రం పూర్తిస్థాయి నిషేధమే పరిష్కారమా? చదువుకు ఉద్యోగం లేదు.. డీజేతో బతుకుదామంటే మాపై ఆంక్షలు ఎందుకంటూ నిర్వాహకులు తమ గోడును పోలీసు అధికారులకు చెప్పు కుంటున్నారు. చదువుకున్నా ఉద్యోగం దొరకక.. అప్పులు చేసి డీజే సౌండ్ సిస్టమ్స్ కొనుగోలు చేసి స్వయం ఉపాధిని ఎంచుకున్నవారు ఎంతోమంది. ఒక డీజే వెనుక నిర్వాహకుడితో పాటు డ్రైవర్లు, సౌండ్ ఆపరేటర్లు, లైటింగ్ సిబ్బంది.. ఇలా పలువురి జీవనోపాధి ముడిపడి ఉంటుంది. ఫ్రీక్వెన్సీ తగ్గిస్తాం.. మా బతుకులు ఆపొద్దు, మా పొట్ట కొట్టొద్దు అంటూ వేడుకుంటున్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా డీజేలకు ఆంక్షలు విధించడంతో తమ ఆదాయాన్ని కోల్పోతున్నామని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత ఫ్రీక్వెన్సీ, నిర్ణీత సమయం పాటిస్తాం.. నిబంధనలు అమలు చేస్తాం.. కానీ మా జీవనోపాధిని పూర్తిగా నిలిపివేయొద్దు అంటూ పోలీసు అధికారులను వేడుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లాలోని డీజే నిర్వాహకులు తమ సమస్యను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ తో పాటు కమిషనరేట్ పరిధిలోని ఉన్నతాధికారులు, డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐల దృష్టికి తీసుకెళ్లి తమ గోడును వినిపిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో షరతులతో అనుమతులు ఇచ్చిన సంగతిని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. మరి పెద్దపల్లిలో ఎందుకు కాదు? కొన్ని జిల్లాల్లో డీజే నిర్వాహకుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని సమయ, శబ్ద పరిమితులతో షరతులతో కూడిన అనుమతులు ఇచ్చినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. అదే విధంగా పెద్దపల్లి జిల్లాలో కూడా నిబంధనల పరిధిలో అనుమతులు ఇవ్వాలని వారు కోరుతున్నారు.
నియంత్రించండి.. నిబంధనలు పెట్టండి.. కానీ ఉపాధిని మాత్రం పూర్తిగా నిలిపేయొద్దు! డీజే శబ్దాన్ని నియంత్రించాలి.. కానీ బతుకుల శబ్దాన్ని వినాలి! డీజే వల్ల శబ్ద కాలుష్యం, ప్రజలకు ఇబ్బందులు ఉంటే వాటిని నియంత్రించడం అవసరమే. అయితే నిబంధనలతో నియంత్రించగల సమస్యకు పూర్తిస్థాయి నిషేధమే పరిష్కారమా? అన్నదే నిర్వాహకుల ప్రశ్న. పండుగకు డీజే వద్దంటే.. వారి కుటుంబాల ఆదాయం ఎక్కడి నుంచి? శబ్దానికి పరిమితి పెట్టండి.. సమయానికి పరిమితి పెట్టండి.. కానీ ఉపాధికి మాత్రం తాళం వేయొద్దు! ఇదే పెద్దపల్లి జిల్లా డీజే నిర్వాహకుల విజ్ఞప్తి. మరి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ వారి మొరను పరిగణనలోకి తీసుకుంటారా? నిబంధనల పరిధిలో షరతులతో కూడిన అనుమతులు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తారా? లేక పండగ పూట ఆ కుటుంబాలు దిక్కులు చూడాల్సిందేనా? చూడాలి మరి.

పోషణ మాసంతో ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి కృషి

- మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి

ధర్మపురి, సెప్టెంబర్ 17, : పోషణ మాసంతో ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. గురువారం జిల్లా శిశు సంక్షేమా శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ధర్మపురి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8వరకు నిర్వహిస్తున్న మండల స్థాయి 9వ పోషణ మాసం కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె తెలిపారు. ముఖ్యంగా

మూడేళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారంపై అవగాహన కల్పించడం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషకాహారంపై

ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పోషణ మాసం ద్వారా పౌష్టికాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, తల్లిపాల ప్రాధాన్యత, చిన్నారుల ఎదుగుదల, రక్తహీనత నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన తరం కోసం ప్రతి కుటుంబం పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, సిడిపిఓ అధికారి వాణిశ్రీ, ఏసీడిపిఓ అధికారి మౌనిక, అంగన్వాడి కేంద్రాల సూపర్వైజర్లు, ఆయాలు పాల్గొన్నారు.

సామాజిక పరివర్తకుడు, సమసమాజ స్వప్నికుడు, న్యూ ఇండియా ఫ్రీడమ్ ఫైటర్, అధ్యక్షులు, ప్రజాబంధు అవార్డు గ్రహీత, ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కామ్రేడ్ క్రాంతి త్రినేత్రుడు కోరిక మేరకు భారత ప్రభుత్వానికి పంపే విజ్ఞప్తి లేఖ

హైదరాబాద్ (తారా జ్యోతి): 2013 జీరం వ్యాలీ కేసులో 10 మంది ఆదివాసీలకు విధించిన మరణశిక్ష రద్దు చేయాలని విజ్ఞప్తి
గౌరవనీయులైన భారత రాష్ట్రపతి / ప్రధానమంత్రి గారికి,
అయ్యా, సెప్టెంబర్ 2026లో జగదల్ పూర్ ప్రత్యేక కోర్టు 2013 జీరం లోయ దాడి కేసులో 10 మందికి మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పు పట్ల తీవ్ర ఆవేదనతో ఈ లేఖ రాస్తున్నాను. మా డిమాండ్లు, అభ్యంతరాలు: 1. ముద్దాయిలు అందరూ ఆదివాసీలే: మరణశిక్ష పొందిన 10 మంది – ప్రమిలా మోడియమ్, చైతు లేకమ్, సుమిత్ర పునేమ్, ముక్కా మాండవి, కోసా కవాసి, ఆయతా మార్కమ్, మద్కమి దేవా, జోగా మద్కమి, బంజామి సన్నా, మహాదేవ్ నాగ్ – అందరూ బస్తర్ ప్రాంతానికి చెందిన గిరిజనులే. ఇందులో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నాయకులు ఒక్కరు కూడా లేరు. దాడికి నాయకత్వం వహించిన వారెవరూ ఈ లిస్టులో లేరు. 2. వారి నేపథ్యాన్ని పరిగణించాలి: దశాబ్దాలుగా జల్, జంగల్, జమీన్ కోసం జరుగుతున్న పోరాటంలో ఎన్ని హింసలను భరించి ఈ పరిస్థితికి వచ్చారో కోర్టు గమనించాలి. ఇది ఆత్మరక్షణలో భాగంగా చూడాలి. 3. ఆపరేషన్ కగార్ లో న్యాయం ఏది?: ఆపరేషన్ కగార్ పేరుతో గత రెండేళ్లలో వేలాది మంది ఆదివాసీలు ఎన్‌కౌంటర్లలో చంపబడుతుంటే, ఆ హత్యలకు బాధ్యులైన వారికి శిక్ష లేదు. కానీ ఆదివాసీలకు మాత్రం ఉరిశిక్ష విధించడం ద్వంద్వ న్యాయం కాదా? 4. ఇది అసంపూర్ణ న్యాయం: ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ గారు కూడా చెప్పినట్లు, పెద్ద కుట్ర కోణం విచారణ కాలేదు. 39 మందిలో 28 మంది ఇంకా అరెస్టు కాలేదు. కేవలం కిందిస్థాయి గిరిజనులను మాత్రమే బలిపశువులను చేయడం బాధాకరం. కాబట్టి భారత ప్రభుత్వాన్ని కోరుతున్నది ఏమనగా: ఈ మరణశిక్షను రద్దు చేయాలి. సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఈ కేసుపై స్వతంత్ర విచారణ జరిపించాలి. ఆదివాసీల హక్కులను కాపాడేందుకు ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి. ఈ తీర్పు అమలుకు ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ధ్రువీకరణ అవసరం కాబట్టి, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.
ఇట్లు,
క్రాంతి త్రినేత్రుడు
సామాజిక పరివర్తకుడు, సమసమాజ స్వప్నికుడు,
న్యూ ఇండియా ఫ్రీడమ్ ఫైటర్, అధ్యక్షులు,
ప్రజాబంధు అవార్డు గ్రహీత, ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు,
కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి

బైట్స్ డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించిన ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ జహంగీర్

హైదరాబాద్ 17 సెప్టెంబర్, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ అరబిక్ అధ్యయనాల విభాగం మాజీ డీన్ మరియు విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ జహంగీర్ ఈరోజు హైదరాబాద్‌లోని కింగ్ కోఠిలో "బైట్స్ డెంటల్ క్లినిక్" పేరుతో ఒక దంత వైద్యశాలను ప్రారంభించారు. ఈ క్లినిక్‌ను డాక్టర్ సయ్యద్ అబ్దుర్ రఫే హాష్మీ మరియు డాక్టర్ ఎండి. ముబషీర్ సంయుక్త భాగస్వామ్యంతో స్థాపించారు. క్లినిక్ ప్రారంభోత్సవం అనంతరం మాట్లాడిన డాక్టర్ సయ్యద్ జహంగీర్, వైద్యులు తమ భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. రోగులకు పూర్తి అంకితభావంతో మరియు ఓర్పుతో చికిత్స అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సయ్యద్ అఫ్సాన్ హాష్మీ, కమాలుద్దీన్ పాల్గొన్నారు. జామియా ఆయిషా నిస్వాన్, హైదరాబాద్ ట్యూటర్ జనాబ్ మొహమ్మద్ అఫ్జల్ హుస్సేన్ దువాతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది. రేడియాలజిస్ట్ డాక్టర్ అజ్మత్ అలీ ఇల్యాస్, సయ్యద్ తసీన్ హాష్మీ, సయ్యద్ యమీన్ హాష్మీ, సయ్యద్ మొయిజుద్దీన్, సయ్యద్ జవాద్ హాష్మీ, సద్రుద్దీన్, అబ్దుల్ ఖుద్దూస్, షుజావుద్దీన్ ఇఫ్తెఖారీ, డాక్టర్ బజహర్ అలీ, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

20వ వార్డులో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

జమ్మికుంట, సెప్టెంబర్ 17 : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో గురువారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 20వ వార్డు కౌన్సిలర్ గుర్రం కావ్య పరశురాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ఉన్న ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ, ప్రజల కోసం పోరాడిన త్యాగధనులను స్మరించుకున్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం దేశభక్తి, జాతీయ సమైక్యతకు సంబంధించిన అంశాలపై నాయకులు మాట్లాడారు. యువత, విద్యార్థులు దేశ చరిత్రను తెలుసుకోవడంతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 200వ బూత్ అధ్యక్షుడు గుర్రం రోహిత్, 201వ బూత్ అధ్యక్షుడు పుట్ట నగేశ్, బీజేపీ నాయకులు శ్రీకాంత్, భాను, నరసింహ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, సెప్టెంబర్ - 17:: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో, మంగళవారం ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మల బాపు ఆదేశాల మేరకు రాష్ట్ర సభ్యులు ముంజం సారయ్య ఆధ్వర్యంలో, ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం, రిజిస్ట్రేషన్ నెంబర్ 141 / 2015 జిల్లా నూతన కమిటీ మంగళవారం ఎన్నుకున్నారు ఈ కమిటీకి గౌరవ అధ్యక్షుడు గుంటి మల్లయ్య, జిల్లా అధ్యక్షుడు శీలం లక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలినేని సాంబయ్య ఎన్నికైనారు. ముంజం సారయ్య మాట్లాడుతూ గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా వైజ్ గా ఫుల్ కమిటీలు త్వరలో వేస్తామని, అదేవిధంగా పెద్దపెల్లి జిల్లాకు మేకల కిష్టయ్యకు పిట్టల సారయ్యకు ఇన్చార్జిలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ భీముని సారయ్య, మాజీ కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, మేకల తిరుపతి,గంప వెంకటేష్, కోట భీమయ్య, లక్ష్మయ్య, నాగరాజు,రమేష్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్ ఉన్నతాధికారులతో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల సమీక్ష

గోదావరిఖని టౌన్ : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఈరోజు రామగుండంలోని ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల్లో ఎస్టీ ఉద్యోగులు, కార్మికులకు సంబంధించిన అంశాలతో పాటు సంస్థల కార్యకలాపాలు, స్థానికంగా నెలకొన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. అనంతరం ఎన్టీపీసీ పవర్ ప్లాంట్‌ను సందర్శించి విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి, విద్యుత్ తయారీకి సంబంధించిన వివిధ దశలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రామగుండం ఆర్ఎఫ్సీఎల్ (రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్) ప్లాంట్‌ను సందర్శించి యూరియా తయారీ విధానం, ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పరిశ్రమల కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా సంస్థల పనితీరు, ఉద్యోగులు మరియు స్థానిక ప్రజలకు సంబంధించిన అంశాలను మరింత సమగ్రంగా తెలుసుకునే అవకాశం లభించిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తే చర్యలు తప్పవు

ఓ మైనర్ బాలికను వేధించిన నిందితుడి అరెస్ట్

మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం సెప్టెంబర్ 17, : మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి హెచ్చరించారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలికను వేధించిన కేసులో నిందితుడిని అరెస్టు చేసారు. సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహేశ్వరం మండల కేంద్రంలో ఓ మైనర్ బాలికను మహేశ్వరం గ్రామానికి చెందిన మంఖాల దశరథ వేధించినట్లు దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు తీర్పు ప్రకారం నిందితున్ని చర్లపల్లి జైలుకు తరలించినట్లు తెలిపారు. మహిళలు వేధింపులకు గురైతే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిఐ రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి మయాంక్ యాదవ్ ఔట్

లక్నో సూపర్ జెయింట్స్ స్పీడ్ స్టర్ మయాంక్ యాదవ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. వెన్ను నొప్పి తిరగబెట్టడంతో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి ఔటయ్యాడు. నిజానికి గతేడాదిగా గాయాలతో సతమతమవుతున్న మయాంక్.. ఈ ఏడాది ఐపీఎల్లోనే పునరాగమనం చేశాడు. గతేడాది ఐపీఎల్లో 150ం వేగంతో టాక్ ఆఫ్ ద టౌన్ గా మారిన మయాంక్.. ఆ సీజన్ లో అదరగొట్టాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు కేవలం 9 టీ20లే ఆడటం గమనార్హం. ఎక్కువగా వెన్ను నొప్పితో తను రిహాబిలిటేషన్ కే పరిమితం అవుతున్నాడు. గతేడాది ఐపీఎల్ తర్వాత బంగ్లాదేశ్ తో సిరీస్ కోసం జాతీయ జట్టులోకి వచ్చాడు. అయితే ఆ తర్వాత వెన్నునొప్పి తిరగబెట్టడంతో మళ్లీ పునరావాసానికే పరిమితం అయ్యాడు. ఇక తాజా ఐపీఎల్లో లక్నో తరపున రెండు మ్యాచ్ లు ఆడిన మయాంక్.. వంద పరుగులిచ్చి, కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. గాయం కారణంగా మయాంక్ వేగం పడిపోయింది. కనీసం 15 కిమీ తక్కువ స్పీడ్ తో తను బౌలింగ్ చేస్తున్నాడు. అలాగే బౌలింగ్ యాక్షన్ లోనూ మార్పు వచ్చినట్లుగా కనిపిస్తోంది. కేవలం 22 ఏళ్ల వయసులో దూసుకొచ్చిన ఈ యువకెరటం గాయాల కారణంగా వెనుకంజ వేయడంతో విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. బీసీసీఐ భవిష్యత్తు ప్రణాళికల్లో ఉన్న మయాంక్.. తాజా గాయాలతో తను సత్తా చాటలేక పోతున్నాడు. గతేడాదిగా వేళ్ల మీద లెక్కపెట్టగలిగే మ్యాచ్ లనే తను ఆడాడు. సుదీర్ఘకాలం పునరావాసంలో ఉండటంతోపాటు చికిత్స తర్వాత గాయాలు మళ్లీ తిరగబెట్టడం బీసీసీఐని కలవరపరుస్తోంది. సుదీర్ఘమైన పునరావాసం తీసుకున్న తర్వాత కూడా గాయాలు మళ్లీ తిరగబెట్టడంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. బెంగళూరులో గతంలో ఎన్సీఏ పేరుతో పరిచితమైన ఈ సంస్థ పేరును ఎస్ఓఈ గా మార్చారు. ఇక పునరావాసం, చికిత్స తర్వాత కూడా మయాంక్ తోపాటు మరో స్పీడ్ స్టర్ ఉమ్రాన్ మాలిక్ కూడా గాయాలతో ఆటకు దూరం కావడం, అక్కడి నిపుణుల పనితీరును ప్రశ్నించేలా చేస్తోంది. ఇక మయాంక్ విషయానికొస్తే తను పూర్తిగా కోలుకోకముందే ఒత్తిడికి తలొగ్గి ఫిట్ నెస్ సర్టిఫికేట్ ఇచ్చారా..? అనే డౌటనుమానం వ్యక్తం అవుతుంది. ఏదేమైనా తన స్పీడ్ తో క్రికెట్ ప్రేమికులను పులకరించేలా చేసిన మయాంక్.. ఇలా గాయాలతో ఆటకు దూరం కావడం సగటు అభిమానులను కలవరపరుస్తోంది. ఏదేమైనా ఈ సీజన్ లోనైనా సత్తా చాటాలని భావించిన లక్నో యాజమాన్యానికి.. గాయం తిరగబెట్టడంతో మయాంక్ దూరం కావడం షాక్ గా మారింది. అతని స్థానంలో న్యూజిలాండ్ కు చెందిన విలియం ఓ రౌర్క్ ను రీప్లేస్మెంట్ గా తీసుకుంది. తను సత్తా చ్ఛాటాలని లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది.

విరాట్ ఇంకో రెండేళ్లు ఆడతాడనుకున్నా

వన్డేల్లో ఆడాలని అనుకుంటున్నాడు

అలాగే ఇంకా ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ ఆడతాడు

విరాట్ రిటైర్మెంట్?పై రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడం తనను షాక్?కు గురిచేసిందని మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. మరో 2- 3ఏళ్లు టెస్టు క్రికెట్?లో కొనసాగే ఫిట్?నెస్? అతడికి ఉందని శాస్త్రి అభిప్రాయపడ్డాడు. అయితే అతడు రిటైర్మెంట్? ప్రకటించే వారం ముందే విరాట్?తో మాట్లాడినట్లు రవిశాస్త్రి చెప్పాడు. వాళ్లిద్దరి మధ్య జరిగిన చర్చ గురించి రవిశాస్త్రి తాజాగా షేర్ చేసుకున్నారు. 'విరాట్?తో రిటైర్మెంట్? ప్రకటించే వారం ముందే అతడితో మాట్లాడాను. రెండు, మూడు ప్రశ్నలు అడిగాను. విరాట్ తన నిర్ణయం పట్ల చాలా క్లారిటీగా ఉన్నాడు. జట్టు కోసం తాను చేయాల్సింది అంతా చేశానని చెప్పాడు. తనలో ఎలాంటి విచారం, కన్?ఫ్యూజన్? లేదు. క్లారిటీగా ఉన్నాడు. తన సమాధానం విన్నాక రిటైర్మెంట్ ఇచ్చేందుంకు 'ఇదే కరెక్ట్? టైమ్' అని నాకు కూడా అనిపించింది. ఇక వన్డేల్లో ఆడాలని అనుకుంటున్నాడు. అలాగే ఇంకా ఫ్రాంచైజీ క్రికెట్?లోనూ ఆడతాడు' అని విరాట్?తో జరిగిన సంభాషణ గురించి శాస్త్రి పేర్కొన్నాడు. 'విరాట్ ఇంకో రెండేళ్లు ఆడతాడనుకున్నా. కానీ, సడెన్?గా రిటైర్మెంట్ అనౌన్స్ చేసి షాకిచ్చాడు. అయితే అతడు మానసికంగా అలసిపోయాడు. జట్టులో అందరికంటే శారీరకంగా ఫిట్?గా ఉన్నా, మానసికంగా అలసిపోయాడు. సాధారణంగా ఓ ప్లేయర్ మ్యాచ్?లో తన పని పూర్తి చేసి ప్రశాంతంగా ఉంటాడు. కానీ, విరాట్ అలా కాదు. బరిలోకి దిగితే అన్ని క్యాచ్?లు పట్టాలి, పూర్తి స్థాయిలో బ్యాటింగ్ చేయాలి, అన్ని వికెట్లు తనే తీసుకోవాలి అన్నట్లు చురుగ్గా ఉంటాడు. ఆట తీవ్రత ఆ స్థాయిలో ఉంటే రెస్ట్ అనేకి కచ్చితంగా అవసరం. లేకపోతే మానసికంగా అలసిపోక తప్పదు' అని రవిశాస్త్రి అన్నాడు. కాగా, విరాట్ తన 14 ఏళ్ల టెస్టు కెరీర్?కు ఇటీవల వీడ్కోలు పలికాడు. 2011లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన విరాట్ గతేడాది ఆసీస్?పై చివరి మ్యాచ్ ఆడాడు. 123 టెస్టుల్లో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఇప్పటికే టీ20 లకూ రిటైర్మెంట్ ఇచ్చేసిన కోహ్లీఇకపై కేవలం వన్డేల్లోనే కొనసాగనున్నాడు.

ఆర్‌సీబీ మహిళల జట్టు ఒక టైటిల్ గెలిచింది

త్వరలోనే పురుషుల జట్టు కూడా టైటిల్ అందుకుంటుంది

ఆర్‌సీబీ జట్టు కెప్టెన్ రజత్ పటీదార్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి ఒక్క ఐపీఎల్ ట్రోఫీ లేదని, ఈ సారి గెలుస్తారా? అన్న ప్రశ్నకు ఆ జట్టు కెప్టెన్ రజత్ పటీదార్ ఆగ్రహానికి గురయ్యాడు. ఆర్‌సీబీకి ట్రోఫీ లేదని ఎవరూ అనలేరని, తమ మహిళల జట్టు ఒక టైటిల్ గెలిచిందని చెప్పాడు. త్వరలోనే పురుషుల జట్టు కూడా టైటిల్ అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశాడు. ప్రముఖ క్రికెట్ హోస్ట్ మయంతి లాంగర్‌తో జరిగిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో రజత్ పటీదార్ ఈ వ్యాఖ్యలు చేశాడు.'మాకు ఒక ట్రోఫీ ఉంది. మా మహిళల జట్టు టైటిల్ గెలిచింది. వాళ్ల విజయం ఆదర్శం. మాకు ట్రోఫీ లేదని ఎవరూ అనలేరు. నేను కెప్టెన్ అయిన తర్వాతే ఆర్‌సీబీ ఎంత పెద్ద ఫ్రాంచైజీ అనే విషయం తెలిసిందే. నాకు కూడా ఆర్‌సీబీ అంటే చాలా ఇష్టం ఉండేది. విరాట్ భాయ్, ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ కారణంగానే నేను ఐపీఎల్ చూడటం స్టార్ట్ చేశాను. వారిని టీవీలో చూస్తూ నేను కూడా జీవితంలో ఒక్కసారైనా ఆర్‌సీబీకి ఆడాలనుకునేవాడిని.'అని తెలిపాడు. ఆర్‌సీబీ జట్టులోకి తాను రిప్లేస్‌మెంట్ ఆటగాడిగా రావాలనుకోలేదని, బ్యాకప్ ప్లేయర్‌గా బెంచ్‌పై కూర్చోవడం తనకు నచ్చదని తెలిపాడు. వేలంలో ఆర్‌సీబీ కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు చెప్పుకొచ్చాడు. 'ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు నిన్ను తీసుకుంటాం. రెడీగా ఉండని ఆర్‌సీబీ ఫ్రాంచైజీ నుంచి మెసేజ్ వచ్చింది. కానీ మెగా ఆక్షన్‌లో నన్ను ఆర్‌సీబీ కొనుగోలు చేయలేదు. దాంతో తీవ్ర కోపం వచ్చింది. బాధగా అనిపించింది. ఆ తర్వాత లవ్నిత్ సిసోడియా గాయపడటంతో నన్ను రీప్లేస్‌మెంట్‌గా తీసుకున్నారు. నిజం చెప్పాలంటే రీప్లేస్‌మెంట్‌గా రావడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే అక్కడ నాకు ఆడే అవకాశం రాదని తెలుసు. డగౌట్‌లో కూర్చోవడం నాకు ఎప్పుడూ ఇష్టం ఉండదు' అని రజత్ పటిదార్ చెప్పుకొచ్చాడు. ఆ సీజన్‌లో రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా జట్టులోకి వచ్చిన రజత్ పటీదార్ అసాధారణ ప్రదర్శనతో దుమ్మురేపాడు. ఆ తర్వాత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకొని ఈ సీజన్‌లో సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. 11 మ్యాచ్‌ల్లో 8 విజయాలు సాధించి పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్‌కు విజయం దూరంలో నిలిచింది.

తిరుమల శ్రీవారికి సంజీవ్ గోయెంకా భారీ విరాళం

తిరుమల శ్రీవారికి భక్తులు తమకు తోచినంత విరాళాలు అందిస్తుంటారు. ఈ క్రమంలో తిరుమల శ్రీవారికి ఐదు కోట్ల విలువైన బంగారు ఆభరణాలు సమర్పించారు పారిశ్రామికవేత్త సంజీవ్ గోయెంకా. కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఐపీఎల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్, ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్‌పీజీ గ్రూప్ చైర్మన్ సంజీవ్ గోయింక శ్రీవారికి ఐదు కోట్ల రూపాయల విలువగల ఐదు కేజీల బంగారు ఆభరణాలను విరాళంగా సమర్పించారు. ఈ ఆభరణాలలో శ్రీవారి కటి హస్తం (నడుము భాగం అలంకరించే ఆభరణం), వరద హస్తం (దయచూపే భుజానికి సంబంధించిన ఆభరణం) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శుక్రవారం (మే 15న) ఉదయం ఆయన తిరుమల శ్రీవారి ఆలయాన్ని లక్నో టీం ఓనర్ దర్శించుకుని, ఆలయ అధికారులకు ఈ విలువైన బంగారు ఆభరణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సంజీవ్ గోయింకకు ప్రత్యేక సత్కారం అందించారు. విరాళం స్వీకరించిన అనంతరం టీటీడీ అధికారులు ఆయనకు శ్రీవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. సంజీవ్ గోయెంకా మాట్లాడుతూ, "తిరుమల శ్రీవారి దివ్యదర్శనం కలగడం జీవితంలో గొప్ప అనుభవం, స్వయంగా ఆయనకు సేవ చేయడం అనేది ఎంతో గొప్ప సందర్భం అని పేర్కొన్నారు.

ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరం..

ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా 5 టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభం కానుంది. టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపిక సెలెక్టర్లకు సవాల్‌గా మారింది. కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు ఎవరా? అనేది చర్చనీయాంశమైంది. అయితే కోహ్లీ స్థానాన్ని శ్రేయస్ అయ్యర్ మాత్రమే భర్తీ చేయగలడని మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసే జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కుతుందని భావిస్తున్నారు. అయితే గతేడాది సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ మధ్యలోనే శ్రేయస్ అయ్యర్‌పై వేటు పడింది. ఫిట్‌నెస్ సమస్యలతో పాటు బ్యాటింగ్ టెక్నిక్‌లో లోపం ఉండటంతో సెలెక్టర్లు జట్టు నుంచి తప్పించారు. మరోసారి ఆ బలహీనతల కారణంగానే ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా షార్ట్ బాల్స్ ఆడటంలో శ్రేయస్ అయ్యర్ తడబడ్డాడు. దాంతో ప్రతీ జట్టు శ్రేయస్ అయ్యర్ రాగానే షార్ట్ పిచ్ బాల్స్ వేస్తూ అందుకు అనుగుణంగా ఫీల్డ్ సెటప్ చేసి ఫలితం రాబట్టారు. ఈ బలహీనతపై వర్క్ చేసిన శ్రేయస్ అయ్యర్.. దాన్ని బలంగా మార్చుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో షార్ట్ పిచ్ బాల్స్‌ను బౌండరీకి తరలించి పరుగులు రాబట్టాడు. ఐపీఎల్‌లోనూ చెలరేగుతున్నాడు. షార్ట్ పిచ్ బాల్స్ వేసిన బౌలర్లను తనదైన శైలిలో శిక్షిస్తున్నాడు. అయితే వైట్ బాల్ క్రికెట్‌లో రాణించినట్లు.. టెస్ట్ ఫార్మాట్‌లో షార్ట్ పిచ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించడం అంత సులువు కాదని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. విదేశీ పిచ్‌లు సహజంగానే బౌన్సీగా ఉంటాయి. ఈ క్రమంలోనే విదేశీ టెస్ట్ సిరీస్‌ల్లో శ్రేయస్ అయ్యర్‌ను ఆడించి రిస్క్ చేసే యోచనలో భారత సెలెక్టర్లు లేరు. సొంతగడ్డపై టెస్ట్ మ్యాచ్‌లు ఆడించిన తర్వాతే.. అతన్ని విదేశీ పర్యటలకు ఎంపిక చేసే అవకాశం ఉంది. అయితే గతేడాదిగా దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన శ్రేయస్ అయ్యర్.. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ ఆ ఫామ్ కొనసాగిస్తున్నాడు.

స్పోర్ట్స్

ఐపీఎల్‌కు మిచెల్ స్టార్క్ దూరం..

ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. విదేశీ క్రికెటర్లు ఐపీఎల్‌ను వీడి వెళ్లిన విషయం తెలిసిందే. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను అర్ధాంతరంగా ఆపివేయడంతో.. కొందరు విదేశీ ఆటగాళ్లు తమ దేశానికి వెళ్లిపోయారు. అయితే శనివారం నుంచి మళ్లీ మ్యాచ్‌లు పునర్ ప్రారంభంకానున్న నేపథ్యంలో. . కొందరు ఆటగాళు తిరిగి వచ్చేందుకు వెనుకాడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్న స్పీడ్ బౌలర్ మిచెల్ స్టార్క్.. మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు రావడం లేదని స్పష్టం చేశారు. జట్టుతో మళ్లీ కలవడం లేదని ఫ్రాంచైజీలకు స్టార్క్ చెప్పినట్లు సమాచారం ఉన్నది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో మిచెల్ స్టార్క్ ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. ఈ సీజన్‌లో ఆ జట్టు తరపున అతను 11 మ్యాచుల్లో 14 వికెట్లను తీశాడు. అయితే ఢిల్లీ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లాలన్న సంకల్పంతో ఉన్న నేపథ్యంలో స్టార్క్ లేకుండా మిగితా టోర్నీ ఆడడం ఆ జట్టుకు కష్టమే కానున్నది. డీసీ జట్టుకు మళ్లీ ఫా డూప్లిసెస్ జత కలుస్తాడో లేదో ఇంకా స్పష్టంగా తెలియదు. కేవలం లీగ్ దశలో ఆడేందుకు మాత్రమే మళ్లీ జట్టుతో కలవనున్నట్లు ట్రిస్టన్ స్టబ్స్ తెలిపాడు. ఆ తర్వాత వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్లనున్నట్లు అతను పేర్కొన్నాడు. జేక్ ఫ్రేజర్ మెగుర్క్ స్థానంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను డీసీ తీసుకున్ని. జేక్ ఫ్రేజర్ మళ్లీ ఇండియాకు రావడం లేదు. ముస్తఫిజుర్ రెహ్మాన్ కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ రావాల్సి ఉంది. ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ .. ఆర్సీబీ జట్టుతో జత కలిసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా వెళ్లిన అతను మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు ఇండియా వస్తున్నాడు. ఈ విషయాన్ని అతను కన్ఫర్మ్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్స్‌కు అర్హత కోల్పోయినా.. ఆ జట్టు ఆటగాళ్లు పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు వస్తున్నారు. మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఆ క్రికెటర్లు నేరుగా లండన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్తారు.

షెఫాలీ వర్మ, ఆల్ రౌండర్ స్నేహ్ రాణాకు పొట్టి ఫార్మాట్ లో చోటు

ఇంగ్లాండ్ తో వన్డే, టీ20 సిరీస్‌కు భారత జట్ల ప్రకటన

వచ్చే నెలలో ఇంగ్లాండ్ లో పర్యటించబోయే భారత మహిళా జట్టును బీసీసీఐ సెలెక్షన్ కమిటీ తాజాగా ప్రకటించింది. జూన్ 28 నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటనలో ఐదు టీ20ల సిరీస్, జూలై 16 నుంచి మూడు వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది. ఇటీవల శ్రీలంకలో జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్ లో గెలిచి ఊపుమీదున్న భారత్.. ఈ పర్యటనలోనూ సత్తా చాటాలని తహతహలా డాలని భావిస్తోంది. సౌతాఫ్రికా, లంక పాల్గొన్న ఈ సిరీస్ లో ఫైనల్లో ఆసియా చాంపియన్ లంకను చిత్తు చేసి విజేతగా నిలిచింది. చాలా రోజుల తర్వాత విధ్వంసక ఓపెనర్ షెఫాలీ వర్మ, ఆల్ రౌండర్ స్నేహ్ రాణాకు పొట్టి ఫార్మాట్ లో చోటు దక్కింది. ఇక పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్లు క్రాంతి గౌడ్, సయోలీ సత్ఘరే, స్పిన్నర్లు శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయలకు తొలిసారిగా టీ20 జట్టులో చోటు దక్కింది. నాలుగు వారాలపాటు జరిగే ఈ టూర్ ను జూన్ 28న నాటింగ్ హామ్ లో జరిగే తొలి టీ20తో భారత్ ఆరంభిస్తుంది. ఆ తర్వాత వరుసగా జూలై 1 న బ్రిస్టల్ లో రెండో టీ20, నాలుగున ఓవల్ లో మూడో టీ20, 9న మాంచెస్టర్ లో నాలుగో టీ20, 12న బర్మింగ్ హాంలో ఐదో టీ20ని ఆడుతుంది. ఆ తర్వాత 16 జూలై నుంచి మొదలయ్యే వన్డే సిరీస్ లో తొలి మ్యాచ్ ను సౌతాంప్టన్ వేదికగా ఆడుతుంది. ఆ తర్వాత అదేనెల 19న క్రికెట్ మక్కా లార్డ్స్ లో రెండో వన్డే, 22న ఆఖరిదైన మూడో వన్డేను చెస్టర్ లీ స్ట్రీట్ లో ఆడుతుంది. ఈ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ గా హర్మన్ ప్రీత్ కౌర్ వ్యవహరిస్తుండగా, ఆమెకు డిప్యూటీగా స్మృతి మంధాన బాధ్యతలు మోయనుంది. ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ కు భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, నల్లపురెడ్డి శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్, అమంజోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ కు భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, శ్రీ చరణి, శుచి ఉపాధ్యాయ్, అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్. సయాలీ సత్ఘరే.

ప్రతిరోజూ ఈ గడ్డి జ్యూస్ తాగితే అద్భుతమైన ఫలితాలు మీసొంతం..

సూపర్ పవర్స్ పక్కా

కాలం మారుతున్న కొద్దీ మనుషులు కూడా మారుతున్నారు. ప్రతిరోజూ ఎదో ఒక వైరస్, ఎదో ఒక ప్రమాదం పొంచిఉండే అవకాశం ఉండడంతో మనుషులందరూ ఆరోగ్యంపై ఎక్కువగా ద్రుష్టి సారిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది లేత గోధుమ గడ్డిని జ్యూస్ మాదిరిగా చేసుకొని తాగుతున్నారు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో చాలా రకాల పోషక విలువలు దాగి ఉన్నాయి. ఇవి మనిషిని ఆరోగ్యంగా ఉండడంతో పాటు అనేక రకాల ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఇందులో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే చాలా మంది వీటి జ్యూస్ తాగేందుకు ఇష్టపడుతున్నారు. అయితే ఈ జ్యూస్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? దీని తాగడం వలన ఎలాంటి ఫలితాలు వస్తాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. కావలసిన పదార్థాలు: గోధుమ గడ్డి: ఒక కప్పు నీరు: అర కప్పు నిమ్మరసం: ఒక టీస్పూన్ తేనె: ఒక టీస్పూన్ "నోట్లో మెత్తగా కరిగిపోయేలా..మైసూర్ పాక్ ని ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి..స్వీట్ షాపుని మించిన టేస్ట్" తయారుచేయు విధానం: గోధుమ గడ్డిని చిన్న ముక్కలుగా కత్తిరించుకోవాలి. మిక్సీ జార్‌లో గోధుమ గడ్డి, నీరు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టి, జ్యూస్‌ను వేరు చేయాలి. రుచి కోసం నిమ్మరసం, తేనె కలుపుకోవచ్చు. తాజాగా తయారుచేసిన జ్యూస్‌ను వెంటనే తాగాలి. ఎలా తాగాలి: గోధుమ గడ్డి జ్యూస్‌ను ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. రోజుకు 30-60 మి.లీ. జ్యూస్ తాగవచ్చు. మొదట్లో తక్కువ మోతాదులో ప్రారంభించి, నెమ్మదిగా పెంచుకోవచ్చు. గోధుమ గడ్డి జ్యూస్ కొందరికి వికారం కలిగిస్తుంది. దీనిని నివారించడానికి, నిమ్మరసం లేదా అల్లం రసం కలుపుకోవచ్చు. ప్రయోజనాలు: "రాయలసీమ స్పెషల్ వంకాయ అలసందల పులుసు..ఎలా చేసుకోవాలంటే" రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని విషపదార్థాలను తొలగిస్తుంది. రక్తహీనతను నివారిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మం, జుట్టు ఆరోగ్యానికి మంచిది. శరీరానికి శక్తిని అందిస్తుంది. క్యాన్సర్ కణాలతో పోరాడుతుంది. కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గమనిక: గోధుమ గడ్డి జ్యూస్ తాగడం వల్ల కొందరికి వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు రావచ్చు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు గోధుమ గడ్డి జ్యూస్ తాగే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే గోధుమ గడ్డి జ్యూస్ తాగాలి.

వానాకాలంలో పచ్చళ్లు పాడవకుండా ఉండాలంటే ఏం చేయాలి?..



ఈ టిప్స్ పాటిస్తే ఎన్నాళ్లయినా ఫ్రెష్‌గా..

ఎండాకాలం అయిపోయి వర్షాకాలం వచ్చేస్తోంది. అయితే సాధారణంగా ఎండాకాలంలో ఆవకాయ, మాగాయ, నిమ్మకాయ అనేక రకాల పచ్చళ్లను తయారుచేసి పెట్టుకుంటారు. వర్షాకాలంలో వేడి వేడి అన్నంలో కాస్త నెయ్యి, ఓ ముక్క ఊరగాయ వేసుకుని తింటే ఆ రుచే వేరు. అయితే వానాకాలంలో చాలామందికి అతిపెద్ద సమస్య ఊరగాయలు పాడైపోవడం, బూజు పట్టడం. గాలిలో తేమ అధికంగా ఉండటం, వాతావరణం చల్లబడటం వంటి కారణాలతో ఊరగాయలు త్వరగా చెడిపోయే ప్రమాదం ఉంటది. ఊరగాయ పెట్టడం ఎంత కళో..దాన్ని ఎక్కువ కాలం ఫ్రెష్ గా, రుచిగా కాపాడుకోవడం కూడా అంతే నైపుణ్యం. ఈ వర్షాకాలంలో మన ఊరగాయలను పాడవకుండా, వాటి అద్భుతమైన రుచిని నెలల తరబడి ఎలా ఆస్వాదించాలో ఇక్కడ చూడండి. గాజు జాడీలు ఊరగాయలను నిల్వ చేయడానికి ప్లాస్టిక్ లేదా స్టీల్ డబ్బాల కన్నా గాజు జాడీలే ఉత్తమం. ఇవి రసాయన ప్రతిచర్యలకు లోనుకావు. ఊరగాయ రుచిని, స్వచ్ఛతను కాపాడతాయి. జాడీని ఉపయోగించే ముందు వేడినీళ్లతో శుభ్రంగా కడిగి, పూర్తిగా ఆరబెట్టాలి. అందులో ఏమాత్రం తడి ఉండకూడదు. ఊరగాయను జాడీలో వేసిన తర్వాత పైన తప్పకుండా ఆవనూనె లేదా నువ్వుల నూనె పొరలా వేయాలి. ఈ నూనె పొర ఒక రక్షణ కవచంలా పనిచేసి గాలి, తేమ లోపలికి చేరకుండా అడ్డుకుంటుంది. ప్రతిసారీ ఊరగాయ తీసినప్పుడు నూనె పొర సరిగ్గా ఉందో లేదో గమనించండి. శుభ్రమైన చెంచా తరచుగా మనం చేసే పొరపాటు ఏంటంటే.. ఊరగాయ లేదా పచ్చడిని జాడీలో నుంచి తీయడానికి తడి లేదా మనం అన్నం తిన్న చెంచాను ఉపయోగిస్తుంటాం. అయితే ఇట్ల చేయడం వల్ల ఊరగాయలోకి తేమ, ఇతర పదార్థాలు చేరి త్వరగా చెడిపోతుంది, బూజు పడుతుంది. కాబట్టి ఊరగాయను తీయడానికి ఎల్లప్పుడూ పొడిగా, శుభ్రంగా ఉన్న చెంచానే వాడండి. అలాగే ఉపయోగించిన తర్వాత జాడీ మూతను గాలి చొరబడకుండా గట్టిగా మూసివేయడం మర్చిపోకండి. వెనిగర్ లేదా సిట్రిక్ యాసిడ్ వర్షాకాలంలో ఊరగాయలను కాపాడుకోవడానికి వెనిగర్ లేదా సిట్రిక్ యాసిడ్ ఒక అద్భుతమైన ఉపాయం. ఇవి సహజసిద్ధమైన పరిరక్షకాలుగా పనిచేస్తాయి. ఊరగాయ కలిపేటప్పుడు లేదా కలిపిన తర్వాత ఒకటి లేదా రెండు చెంచాల వైట్ వెనిగర్ లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ కలపండి. ఇది ఊరగాయ లెవల్ ని తగ్గించి, బ్యాక్టీరియా, ఫంగస్ వంటి పెరుగుదలను అరికడుతుంది. సిట్రిక్ యాసిడ్ కూడా ఇదే విధంగా పనిచేస్తుంది. ఇది పొడి రూపంలో మార్కెట్లో సులభంగా దొరుకుతుంది. చిటికెడు సిట్రిక్ యాసిడ్ కలిపితే సరిపోతుంది. ఈ రెండూ ఊరగాయను సురక్షితంగా ఉంచడమే కాకుండా దాని సహజమైన రుచిని కూడా కాపాడతాయి. ఎండలో ఆరబెట్టడం ఊరగాయ పర్ఫెక్ట్ గా రావాలన్నా, ఎక్కువ కాలం నిల్వ ఉండాలన్నా అందులో వాడే ముడి పదార్థాలు (కాయలు, ముక్కలు), మసాలా దినుసులు పూర్తిగా పొడిగా ఉండాలి. తేమ అన్నది ఉండకూడదు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇది కొంచెం కష్టమైన పనే అయినా, ఎండ తగిలినప్పుడు ఒకటి రెండు రోజులు ఎండబెట్టడం తప్పనిసరి. ఊరగాయలో తేమ ఎంత తక్కువగా ఉంటే, అది అంత ఎక్కువ కాలం మన్నుతుంది. ప్రియుడితో పత్తాపారం కోసం..తల్లి ఫుడ్ లో నిద్రమాత్రలు కలుపుతున్న 15 ఏళ్ల కూతురు..చివరికి షాకింగ్! నిరంతర పర్యవేక్షణ ఊరగాయ జాడీని ప్రతి వారం లేదా పదిహేను రోజులకోసారి తనిఖీ చేస్తూ ఉండాలి. పైన ఏమైనా చిన్నపాటి బూజు ఏమాత్రం కనిపించినా, వెంటనే ఆ భాగాన్ని జాగ్రత్తగా తీసివేసి, అవసరమైతే కొద్దిగా నూనె కలపండి. ఊరగాయ రంగు, వాసనలో ఏమైనా తేడా ఉంటే గమనించండి. ఈ చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే చాలు, వర్షాకాలంలో కూడా మీ ఊరగాయలు నెలల తరబడి తాజాగా, రుచిగా ఉంటాయి.

ప్రతిరోజూ ఒక్క గ్లాస్ ఈ జ్యూస్ తాగితే 50 ఏళ్ళు వచ్చినా 25 ఏళ్ల మాదిరిగా కనిపిస్తారు

మనందరికీ బీట్‌రూట్ తెలిసిందే. ఇది సమృద్ధిగా పోషకాలు, విటమిన్స్ కలిగిన ఒక దుంప జాతికి చెందిన కూరగాయ. దీని కూర తినడం లేదా, దీని రసం తాగడం వలన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఈ బీట్‌రూట్ రసంలో అనేక నైట్రేట్లు, యాంటీ యాక్సిడెంట్లు, విటమిన్స్ ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని అందించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మ సౌందర్యానికి కూడా చాలా బాగా పని చేస్తాయి. అయితే ప్రతిరోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడం వలన ఎలాంటి ఫలితాలు వస్తాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. బీట్‌రూట్ జ్యూస్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం: "నోట్లో మెత్తగా కరిగిపోయేలా..మైసూర్ పాక్ ని ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి..స్వీట్ షాపుని మించిన టేస్ట్" బీట్‌రూట్‌లో ఉన్న నైట్రేట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండె జబ్బులు, స్ట్రోక్ వంటివి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మెదడు ఆరోగ్యం: బీట్‌రూట్‌లోని నైట్రేట్లు మెదడుకు ఆక్సిజన్ సరఫరాను పెంచి జ్ఞాపకశక్తిని, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఈ రసం చిత్తవైకల్యం, అల్జీమర్స్ వంటి జ్ఞాన సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ: బీట్‌రూట్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ %జ%లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ కల్పిస్తుంది. అలాగే వృద్ధాప్య ప్రభావాలను నియంత్రించి, అకాల వృద్ధాప్యాన్ని నివారించడంలో సహాయపడుతుంది. దీని కారణంగా యవ్వనంగా, ఆరోగ్యంగా, అందంగా కనిపిస్తుంటాము. "రాయలసీమ స్పెషల్ వంకాయ అలసందల పులుసు..ఎలా చేసుకోవాలంటే" చర్మ ఆరోగ్యం బీట్‌రూట్ రసం చర్మానికి మెరుపును ఇస్తుంది. వయసు పెరిగినా.. ఈ రసం చర్మాన్ని యవ్వనంగా ఉంచడానికి సహాయపడుతుంది. వేక్ ఫారెస్ట్ విశ్వవిద్యాలయ పరిశోధకులు చేసిన ఒక అధ్యయనంలో 55 సంవత్సరాలు.. అంతకంటే పైగా వయస్సు గల 26 మంది వ్యక్తులు ప్రతిరోజూ బీట్‌రూట్ రసం తాగడం ద్వారా మెదడు కనెక్టివిటీ మెరుగుపడిందని కనుగొన్నారు. శక్తిని పెంచడం: బీట్‌రూట్ రసం శరీర అలసట, కండరాల బలహీనతను తొలగించి శక్తిని పెంచుతుంది. ఇది కండరాలకు ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరిచి ఓర్పు పెంచుతుంది. ఈ రసం కాలేయాన్ని డీటాక్స్ చేస్తుంది. బీటాలైన్‌లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో ఇది కాలేయం నుండి విషాన్ని తొలగించడం, కొవ్వు కాలేయం నివారించడం, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే బీట్‌రూట్ రసం తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ కలిగి ఉంటుంది. ఇది కడుపును నిండుగా ఉంచుతుంది. ఇది జీవక్రియను పెంచి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

మార్కెట్

మరింత ఆకర్షణీయంగా..

వాట్సాప్ స్టేటస్ కోసం నాలుగు సరికొత్త ఫీచర్లు



ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది ఉపయోగిస్తున్న ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌లలో వాట్సాప్ మొదటి స్థానంలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది ఉపయోగిస్తున్న ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌లలో వాట్సాప్ మొదటి స్థానంలో ఉంది. ఈ యాప్‌ను ప్రస్తుతం ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా నిర్వహిస్తోంది. ఇప్పటికే ఎన్నో ఆకట్టుకునే ఫీచర్లను వాట్సాప్‌లో అందిస్తున్నారు. అనేక కొత్త ఫీచర్లను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇప్పటికే స్టేటస్‌కు పాటల్ని జోడించడం, నచ్చిన వ్యక్తులను 'మెన్షన్' చేసే సదుపాయం తీసుకొచ్చిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ త్వరలో మరో నాలుగు సరికొత్త స్టేటస్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ విషయాన్ని మెటా తన అధికారిక బ్లాగ్‌లో ప్రకటించింది. నచ్చిన లేఅవుట్, మోర్ విత్ మ్యూజిక్, ఫొటో స్టిక్కర్స్, యాడ్ యువర్స్.. ఈ నాలుగు స్టేటస్ ఫీచర్లను యూజర్లకు త్వరలో పరిచయం చేయనున్నట్లు వెల్లడించింది. కొత్త ఫీచర్లు ఇవే.. వాట్సాప్ యాప్‌లోనే కొల్లేజ్‌ను సృష్టించే సౌకర్యాన్ని అందిస్తోంది. నచ్చిన లేఅవుట్‌తో కొల్లేజ్‌ను రూపొందించవచ్చు. ఎడిటింగ్ టూల్స్ సాయంతో స్టేటస్‌లను మరింత ఆకర్షణీయంగా తయారు చేసుకోవచ్చు. యూజర్లు గరిష్ఠంగా ఆరు ఫొటోలను ఎంచుకొని, వాటిని వివిధ లేఅవుట్‌లలో కొల్లేజ్‌గా రూపొందించుకోవచ్చు. ఇక రెండోది.. వాట్సప్ స్టేటస్‌లకు మ్యూజిక్ యాడ్ చేసే సదుపాయాన్ని మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ తాజాగా తీసుకొచ్చింది. ఈ 'మోర్ విత్ మ్యూజిక్' ఫీచర్‌తో యూజర్లు ఒక పాటను నేరుగా వారి స్టేటస్‌గా పోస్ట్ చేయొచ్చు. ఫొటోలను స్టిక్కర్లుగా మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. దీని సాయంతో ఫొటోను స్టిక్కర్‌గా మార్చేసి స్టేటస్‌లో పోస్ట్ చేయొచ్చు. మీకు నచ్చిన విధంగా స్టైలింగ్ చేస్తూ ప్రత్యేకతను చాటొచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌ల్లో ఇప్పటికే విజయవంతమైన ఇంటరాక్టివ్ టూల్ 'యాడ్ యువర్స్' ఫీచర్ త్వరలో వాట్సప్‌లోకి వచ్చేస్తోంది. దీనివల్ల యూజర్లు తమ ఫ్రెండ్స్‌ను స్టేటస్ సంభాషణలో చేర్చొచ్చు. ఈ కొత్త ఫీచర్లతో వాట్సప్ స్టేటస్ మరింత ఆకర్షణీయంగా మారనుంది.

గోల్డ్ లోన్లు తీసుకునేవారికి ఊరట!

రూ.2 లక్షలలోపు రుణగ్రహీతలకు మినహాయింపునివ్వండి

ఆర్బీఐ నూతన మార్గదర్శకాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచన

న్యూఢిల్లీ : బంగారు రుణాలపై రిజర్వుబ్యాంక్ ప్రతిపాదించిన కొత్త మార్గదర్శకాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ పలు సూచనలు చేసింది. బంగారం తాకట్టుపై రూ.2 లక్షల లోపు తీసుకునే రుణ గ్రహీతలకు ఈ మార్గదర్శకాల నుంచి మినహాయింపు నివ్వాలని సూచించింది. సెంట్రల్ బ్యాంక్ రూపొందించిన ఈ మార్గదర్శకాలపై దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు అభ్యంతరాలు వ్యక్తంచేయడంతో చివరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా తమిళనాడుకు చెందిన అన్ని రాజకీయ పార్టీలు ఈ ముసాయిదా మార్గదర్శకాలు చిన్నస్థాయి రుణ గ్రహీతలకు రుణాలు తీసుకోవడం కష్టతరంకానున్నదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ సూచన చేసింది. గత నెలలో ఆర్బీఐ పసిడి రుణాలపై ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో పసిడి తనఖా పెట్టుకొని ఇచ్చే రుణ విలువ, ఈ పసిడి విలువలో 75 శాతం కంటే మించరాదని పేర్కొంది. దీనివల్ల చిన్న, సన్నకారు రైతులకు రుణాలు లభించడం కష్టతరంకానున్నదని తమిళనాడు రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ జారీ చేసిన ముసాయిదాను ఆర్థిక సేవల విభాగం పరిశీలించింది. చిన్న బంగారు రుణ గ్రహీతల అవసరాలపై ప్రభావం పడకుండా ఉండే కొత్త మార్గదర్శకాలను జారీ చేయాలని ఆర్బీఐకి సూచించింది. ఈ నూతన నిబంధనలు వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. గత నెలలో జారీ చేసిన ముసాయిదా మార్గదర్శకాలపై భారీగా అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. దీంతో సెంట్రల్ బ్యాంక్ ప్రత్యేక దృష్టి సారించింది. పలువురు రాజకీయ పార్టీలు, ఆర్థిక విశ్లేషకుల నుంచి అభ్యంతరాలను స్వీకరించిన ఆర్బీఐ..తుది మార్గదర్శకాలను మార్చివేయాలను కుంటున్నది.

అపోలో 8 వేల కోట్ల పెట్టుబడి

హైదరాబాద్ : ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను రూ.390 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.254 కోట్లతో పోలిస్తే 54 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.4,944 కోట్ల నుంచి రూ.5,592 కోట్లకు ఎగబాకినట్టు వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.21,794 కోట్ల ఆదాయంపై రూ.1,446 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసుకున్నది. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాప్ సీ రెడ్డి మాట్లాడుతూ..వచ్చే ఐదేండ్లలో రూ.8 వేల కోట్ల పెట్టుబడితో మరో 4,300 పడకలను ఏర్పాటు చేయబోతున్నట్లు, దీంట్లో తొలి దశలో 2 వేల పడకల అడ్వాన్స్ స్టేజ్‌లో ఉన్నాయన్నారు. దీంతోపాటు హైదరాబాద్, పుణె, కోల్‌కతా, బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లలో ఏర్పాటు చేస్తున్న కేర్ టచ్‌పాయింట్లు, నూతన ఆసుపత్రులు ఈ ఏడాది అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. రోగులకు ప్రపంచస్థాయి చికిత్స అందించాలనే ఉద్దేశంతో నూతన మెడికట్ పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతీ షేరుకు రూ.10 తుది డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది.

ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలు
తీసుకోవడంలో చంద్రబాబు విఫలం

వైఎస్ జగన్

అమరావతి : ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించినప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలమైందని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వైసీపీ నాయకులతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు వర్షపాతం లోటులోనే ఉన్నాయని పేర్కొన్నారు. జూలై, ఆగస్టులో కూడా తీవ్ర వర్షపాతం లోటు కొనసాగినా కరువు కార్యచరణ చేపట్టలేదని విమర్శించారు. సాధారణంగా 76 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరగాల్సి ఉండగా 56.4 లక్షల ఎకరాలకే పరిమితమైందని అన్నారు. ప్రభుత్వ మాటలు నమ్మి సాగుచేసిన రైతులు ఎకరాకు రూ.15 వేల నుంచి 20 వేల రూపాయల వరకు నష్టపోయారని వివరించారు. శ్రీశైలం నీటిని సరైన సమయంలో రాయలసీమకు మళ్లించడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. పులిచింతల వద్ద తెలంగాణ చేపడుతున్న లిఫ్ట్‌లపై కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. కరువు ప్రభావిత మండలాలను తక్షణమే అధికారికంగా ప్రకటించాలని, రుణాలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. కరువు ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల కోసం కేంద్రాన్ని వెంటనే అదనపు పనిదినాలు కోరాలని సూచించారు.ప్రపంచ పటాలు పరిశీలించండి కరువు సమస్యలపై వైసీపీ శ్రేణులు ఆందోళనలు చేపట్టాలి.. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మండల, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వైసీపీ ఆందోళన కార్యాక్రమాలను చేపట్టాలని వైఎస్ జగన్ పార్టీ శ్రేణులకు సూచించారు. పరిస్థితి తీవ్రతను బట్టి కరువు ప్రభావిత ప్రాంతాల్లో తాను కూడా పర్యటిస్తానని తెలిపారు.

మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

అమరావతి : అమరావతి మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే అని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. సాక్షి మీడియాలో రాజధాని మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఎవరూ సమర్థించరని పేర్కొన్నారు. అమరావతికి కులం, మతం ఆపాదించడం సరికాదన్నారు. ఇక్కడి ఆడవాళ్లు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. రాజధాని కోసం భూములు ఇవ్వడమే వాళ్లు చేసిన తప్పా?అని నిలదీశారు. వాక్ స్వాతంత్ర్యం పేరుతో మహిళలను నోటికొచ్చినట్లు- మాట్లాడితే ఊరుకునేది లేదు. అమరావతి రైతులు సాక్షి మీడియాను ఏమైనా అన్నారా? వాళ్లు మళ్లీ రోడ్డెక్కే పరిస్థితిని సాక్షి మీడియా కల్పించింది. అమరావతి గురించి తప్పుగా మాట్లాడటం కొమ్మినేనికి కొత్తేం కాదు. గతంలోనూ అనేకసార్లు ఇలాగే చేశారు. మహిళలను కించపరిచిన కొమ్మినేని శ్రీనివాసరావులో పశ్చాత్తాపం లేదు. ఇంతవరకు మహిళలకు క్షమాపణ కూడా చెప్పలేదని రాయపాటి శైలజ అన్నారు.

జర్నలిస్ట్ సంక్షేమ చట్టాల రద్దు

రద్దు చేసిన వాటిని పునరుద్దరించాలి

కేంద్రానికి జర్నలిస్ట్ సంఘాల నిరసన

విశాఖపట్టణం : దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ అన్నారు. ఆయా రెండు చట్టాల రద్దును నిరసిస్తూ ... సోమవారం కలెక్టరేట్ ఎదుట వర్కింగ్ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 1955లో కేంద్రం అమల్లోకి తేవడం జరిగిందన్నారు. అలాగే వేతనాలు చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుంచి అమలు చేయడం జరిగిందన్నారు. అటువంటి చట్టాలను 70 ఏళ్ల తర్వాత రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాబట్టి కేంద్రం రద్దు చేసిన ఈ రెండు చట్టాలను జర్నలిస్ట్ ల పరిస్థితులు దృష్టి లో ఉంచుకొని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సంక్షేమం కొరవడిందని, అలాగే ఉద్యోగ భద్రతతో పాటు- వేతనాలు చెల్లింపులు, దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవని, అందువల్లే మీడియా కమిషన్ ఏర్పాటు–ను తాము ఎప్పటినుంచో స్వాగతిస్తున్నామన్నారు. వీటితోపాటు- అటాక్స్ కమిటీలు, ఇతర ప్రభుత్వ కమిటీ–ల్లో కూడా జర్నలిస్టుల సంఘాలకు విధిగా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసరావు,బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు,కార్యదర్శి కె. మదన్.చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, జర్నలిస్టు నేతలు వి. శ్రీనివాసరావు, కృష్ణ మూర్తి నాయుడు, శ్రీనివాస్ నాయుడు, కామన్న, కె.వి శర్మ, చక్రి,నాయుడు, సత్య నారాయణ, శ్రీ లత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

చర్చలో అమరావతి ప్రస్తావన ఎందుకు?

ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్

విజయవాడ : న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు ఎవరినీ క్షమాపణ కోరలేదని ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్ తెలిపారు. టీవీ చర్చ సందర్భంగా అమరావతిపై అసభ్యంగా మాట్లాడారని, ముందస్తు వ్యూహం ప్రకారమే ఇలా అన్నట్లు అనిపిస్తోందని అన్నారు. చర్చలో ఇలాంటి విషయాలను దూరంగా పెట్టాలని, అలా మాట్లాడే వారి వ్యాఖ్యలను ఖండించాల్సి ఉందన్నారు. కానీ అలా జరగలేదన్నారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆలపాటి మాట్లాడారు. ఎక్కడో కథనం రావడం.. దానిని కావాలని చర్చలో ప్రస్తావించడం చూశాం. అమరావతిని టార్గెట్ చేసి ఇలాంటి వ్యాఖ్యలు చేశారని అనిపిస్తోంది. ఈ వ్యాఖ్యలతో కొందరికి బాధ కలిగి ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ ఛానల్‌ను నడుపుతున్న యాజమాన్యం ఎవరో అందరికీ తెలుసు. ఇంత చౌకబారు జర్నలిజం ఎందుకు వచ్చిందో అలోచించాలి. వారి పార్టీ అజెండా కోసం ఈ ఎలాట్‌ఫామ్‌ను వాడుకుంటున్నారు. ఆంగ్లపత్రిక కథనంలో ఎక్కడా అమరావతి ప్రస్తావన లేదు. చర్చలో ఆ సందర్భాన్ని ఎందుకు జోడించారో వివరణ ఇవ్వాలి. రాజకీయాలు జోడించాల్సిన అవసరం ఎవరికీ లేదని ఆలపాటి పేర్కొన్నారు.

నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్..

సమాజ పురోగతికి విద్య దోహదం..
విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు..
విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా...
వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.

విజయవాడ : పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్‌గా ఎదగాలని సమాజ పురోగతికి విద్య ఎంతో దోహదపడుతుందని, విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా ఉంటుందని, ఉపాధ్యాయులు మార్గదర్శకులై విద్యార్థుల కలల సాకారానికి కృషి చేయాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.పదవ తరగతి ఇంటర్ మీడియేట్ -2025 పరీక్ష ఫలితాలలో అసాధారణ ప్రతిభ కనపరచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమం సోమవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరైన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర లు పాల్గొని విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలతో విద్యార్థులకు చదువుపట్ల మరింత ఉత్సాహం ఆసక్తిని కలిగించే విధంగా అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ముఖ్యంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర వంటి పథకాలు ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని క్వాంటమ్ ర్యాలీగా కొత్త కొత్త ఆవిష్కరణలతో కేంద్రంగా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కేంద్రం నుండి డిజిటల్ ఇండియా, మేకింగ్ ఇండియా వంటి కార్యక్రమాలతో సహకారం అందిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) కేంద్రంగా చేయాలని 500లకు పైగా స్టార్టప్‌లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వాలు పాఠశాల, కళాశాల విద్యను నిర్వీర్యం చేశాయన్నారు. కొత్త కొత్త పథకాలతో విద్యార్థులకు చదువు పట్ల మరింత ఉత్సాహం, ఆసక్తిని కలిగించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు వినూత్న పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఇదే ప్రతిభను కొనసాగిస్తూ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఐఏఎస్‌లను స్ఫూర్తిగా తీసుకుని పాలసీ మేకింగ్‌లో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కలల సాకారమైన స్వర్ణాంధ్ర -2047, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందే కల సాకారంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు అన్ని విషయాలలోను అవగాహన కల్పించుకుని సమాజ వికాసానికి పాటుపడాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి పెట్టి దేశంలోనే రాష్ట్రాన్ని, ప్రపంచంలోనే మన దేశాన్ని అగ్ర భాగాన నిల్పడంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మరింత ప్రోత్సహించి ఊతమిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వినూత్నంగా "షైనింగ్ స్టార్స్" పేరుతో అవార్డులను ప్రాధానం చేయడం అభినందనీయమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక అవసరాలు గల ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి వారిలోనూ వారి తల్లిదండ్రులలో ఆత్మవిశ్వాసం నింపి గౌరవ భావం కలిగించడం జరిగిందన్నారు. విద్యార్థులలో ప్రతిభతో పాటు పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలైన అధిరోహించవచ్చునన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె అబ్దుల్ కలామ్ లాంటి వారి విజయ గాధలు విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారి ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ, సమాన అవకాశాలు లభిస్తే ఎవరికైనా విజయం సాధించడం సాధ్యమేనని షైనింగ్ స్టార్స్ విద్యార్థులు నిరూపించారు. "ఇది కేవలం ప్రారంభమేనని... విద్యార్థులు తమ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆసరా ద్వారా విద్యార్థులు ఉన్నత విద్య కోసం అడుగులు వేయాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు, వసతులు కల్పిస్తోందన్నారు. పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు ఆర్థికంగా సహకారం అందించేలా పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. వీటిని ఉపయోగించుకుని ఆకాశమే హద్దుగా చేసుకుని కలలను సహకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కోరారు.సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కేజీ నుండి పీజీ వరకు ప్రణాళికతో సంస్కరణలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యా సంస్థలలో స్టార్ రేటింగ్‌ను అమలు చేసి మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం స్కిల్ డవలప్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దేశంలోనే స్కిల్ సెన్సెస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షైనింగ్ అవార్డులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని ఉన్నత విద్యను చదవాలన్న లక్ష్యాన్ని ప్రేరేపిస్తుందన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు. గతంలో విద్య రంగం మూడవ స్థానంలో ఉంటే గత పాలకుల విధానాల వలన 19వ స్థానానికి దిగజారిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గాడితప్పిన విద్య వ్యవస్థను దారిలో పెట్టేందుకు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పరిశోధనాత్మక దృష్టితో ఆలోచన చేయాలన్నారు. సృజనాత్మక ఆలోచనలతో ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగేందుకు ఉపాధ్యాయుల ప్రోత్సహం అవసరమన్నారు. రాష్ట్ర ఘనతను దేశ విదేశాలలో చాటి చెప్పే విధంగా విద్యార్థులు మేదో సంపదను పెంచుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్ళాలన్నారు. అనంతరం ఫలితాలలో అత్యుతమ ప్రతిభ కనపరచి షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఎంపికైన 131 మంది పదవ తరగతి విద్యార్థులు, 43 మంది ఇంటర్ మీడియట్ విద్యార్థులకు 20 వేల రూపాయల నగదు, షీల్డ్, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల మార్కులు సాధించడం వెనుక అహర్నిశలు కృషి చేసిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట డైరెక్టర్ జి. ఉమామహేశ్వరరావు, షైనింగ్ స్టార్స్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు కదగ్గర పడడంతో భక్తులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఆదివారం ఉదయం స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో అన్ని కంపార్ట్‌మెంట్స్ పూర్తిగా నిండిపోయి.. వెలుపల క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. సోమవరం కూడా రద్దీ కొనసగింది. 88,257 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా.. 45,068 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.68 కోట్లు- అని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఓవైపు వేసవి సెలవులు ముగింపుకు రావడం, మరోవైపు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. మరో వారం రోజుల పాటు- భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు తగిన ఏర్పాట్లను టీ–టీ–డీ అరేంజ్ చేస్తోంది. ఇటీ–వల కాలంలో మెట్ల మార్గం, రోడ్డు మార్గాల్లో పులులు సంచరిస్తుండడంతో.. భక్తులు రక్షణ కోసం టీటీడీ, ఫారెస్ట్, పోలీసుల అధికారులు చర్యలు తీసుకుంటు–న్నారు.

టీవీ చర్చలో మహిళలపై అసభ్య విమర్శలు

యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్

సాక్షి కార్యాలయంపై అమరావతి మహిళల దాడియత్నం

మహిళల పట్ల గౌరవంగా ఉండాలని వెంకయ్య సూచన

విజయవాడ : టీవీ చర్చలో అమరవాతి మహిళలను వేశ్యయలతో పోల్చడంపై ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలో టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి గుంటూరుకు తీసుకొస్తున్నారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ... సాక్షిలో కొమ్మినేని నిర్వహించిన చర్చలో జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన వ్యాఖ్యల పైన పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళలు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద అమరావతి మహిళలు ఆందోళనకు దిగారు. కార్యాలయం బోర్డును తొలగించారు. ఈ క్రమంలో సాక్షి యాజమాన్యం కార్యాలయం గేటుకు తాళాలు వేసింది. దీంతో మహిళా నేతలు గేటు ఎక్కి నిరసన తెలిపారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల పట్ల జగన్, భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని వాసులు, మహిళలు సాక్షి కార్యాలయంలోకి కోడిగుడ్లు విసిరారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద మహిళలు ఆందోళన చేశారు. తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు మహిళలు ఇందులో పాల్గొన్నారు. సాక్షి కార్యాలయం బోర్డును కూల్చి నిరసన తెలిపారు. ఇదిలావుంటే అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్యనాయుడు కోరారు.

కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్ : భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా

నేడు బోధన్ బంద్‌కు పిలుపు

బోధన్ : నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

వరుస సినిమాలతో మీనాక్షి జోరు

మిస్ ఇండియా మీనాక్షి చౌదరి స్పీడ్ చూస్తుంటే.. వచ్చే ఏడాదికి టాప్ హీరోయిన్ అయి కూర్చునేలా ఉంది. ఆమె లైనప్ అలా ఉంది మరి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుపెట్టిన ఈ అందాలభామ.. రెండో సినిమా 'హిట్ 2'తో హిట్ అందుకున్నది. అక్కడి నుంచి అవకాశాలు ఈ ముద్దుగుమ్మకి క్యూ కట్టాయి. తమిళ అగ్రహీరో విజయ్‌కు జోడీగా తాను నటించిన పాన్‌ఇండియా సినిమా సెప్టెంబర్ 5న విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్‌కు జోడీగా నటించిన 'లక్కీభాస్కర్' సెప్టెంబర్ 7న విడుదల కానుంది. విశ్వక్‌సేన్‌తో జతకట్టిన 'మెకానిక్ రాకీ' అక్టోబర్ 31న రానుంది. వెంకటేశ్, అనిల్ రావిపూడిల సినిమాలో కూడా మీనాక్షి చౌదరే కథానాయిక. వీటితోపాటు వరుణ్‌తేజ్ 'మట్కా'. ఈ లైనప్ గురించి మీనాక్షిని అడిగితే 'అంతా గాడ్ గ్రేస్. పైగా చేస్తున్నవన్నీ పాన్ ఇండియా సినిమాలే. ఓ వైపు ఆనందంగా.. మరోవైపు భయంగా ఉంది. అటు యంగ్‌స్టర్స్‌తోనూ, ఇటు సీనియర్ హీరోలతోనూ చేసే ఛాన్స్ బహుశా నాకే దక్కిందేమో..' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి.

ఓటీటీలోనూ సత్తా చాటుతోన్న విశ్వనాథ్ అండ్ సన్స్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, మమితా బైజు జంటగా నటించిన సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ ఫ్యామిలీ డ్రామా థియేటర్లలో భారీ విజయం సాధించింది. అనంతరం సెప్టెంబర్ 11న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీ థియేటర్ రన్‌లోనే కాదు.. ఓటీటీలోనూ తన సత్తా చాటుతోంది. ఈ క్రమంలో ముఖ్యంగా దళపతి విజయ్, ప్రభాస్ సినిమాల వ్యూస్‌ను అధిగమిస్తూ సూర్య మూవీ సరికొత్త రికార్డు సృష్టించింది. 'విశ్వనాథ్ అండ్ సన్స్' తొలి వారంలోనే రికార్డు స్థాయి వ్యూస్ సొంతం చేసుకుంది. నెట్‌ఫ్లిక్స్ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. ఈ సినిమా తొలి వారం (సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు)లోనే 5.5 మిలియన్ వ్యూస్ సాధించింది. మొత్తం 14.6 మిలియన్ వ్యూయింగ్ అవర్స్ నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా నెట్‌ఫ్లిక్స్ నాన్-ఇంగ్లిష్ మూవీస్ ట్రెండింగ్ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఈ రికార్డు బట్టి చూస్తే ఈ సినిమాకు ఇండియాలోనే కాకుండా విదేశీ మార్కెట్లలోనూ ప్రేక్షకుల ఆదరణ లభిస్తోంది. నెట్‌ఫ్లిక్స్‌లో ప్రస్తుతం ఈ సినిమా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులో ఉంది. 5.5 మిలియన్ వ్యూస్‌తో 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. 2026లో థియేటర్ల తర్వాత ఓటీటీలోకి వచ్చిన సౌత్ ఇండియన్ సినిమాల ఫస్ట్ వీక్ వ్యూయర్‌షిప్‌లో టాప్ లో నిలిచింది. అంతకుముందు విజయ్ మూవీ బ్లాస్ 4.4 మిలియన్ వ్యూస్‌తో టాప్ ఉండగా.. సూర్య సినిమా ఆ రికార్డును బ్రేక్ చేసింది. కరా 3.8 మిలియన్, జననాయగన్ 3.6 మిలియన్, ప్రభాస్ 'రాజాసాబ్ 3.4 మిలియన్ వ్యూస్‌తో తదుపరి స్థానాల్లో నిలిచాయి. అంటే సూర్య సినిమా థియేటర్లలో సాధించిన విజయాన్ని ఓటీటీ రిలీజ్ తర్వాత కూడా కొనసాగించిందని చెప్పొచ్చు. ఇదే సమయంలో మరో రికార్డు నమోదైంది. నెట్‌ఫ్లిక్స్‌లో థియేట్రికల్ రిలీజ్ తర్వాత స్ట్రీమింగ్‌కు వచ్చిన సౌత్ ఇండియన్ సినిమాల ఆల్‌టైమ్ ఫస్ట్ వీక్ వ్యూయర్‌షిప్‌లో 'విశ్వనాథ్ అండ్ సన్స్' 5.5 మిలియన్ వ్యూస్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో అల్లు అర్జున్ పుష్ప 2 5.8 మిలియన్ వ్యూస్‌తో మొదటిస్థానంలో ఉండగా.. ఆ తర్వాత 'విశ్వనాథ్ అండ్ సన్స్' 5.5 మిలియన్‌తో నిలిచింది. ఇడ్లీ కాడాయి 5.2 మిలియన్, లక్కీ భాస్కర్ 5.1 మిలియన్, బాస్ట్ 4.4 మిలియన్ వ్యూస్‌తో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అంటే కేవలం 2026లోనే కాకుండా నెట్‌ఫ్లిక్స్‌లో సౌత్ సినిమాల డిజిటల్ వ్యూస్‌లో కూడా కూడా సూర్య మూవీ టాప్‌లో నిలిచిందన్నమాట. ఇక సూర్య మూవీకి అంతర్జాతీయంగా కూడా మంచి ఆదరణ లభిస్తోంది.



వేగం పెంచిన 'ధర్మన్'

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ చిత్రం 'ధర్మన్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మూడో షెడ్యూల్ బుధవారం ప్రారంభమైంది. ఈ విషయాన్ని దర్శకుడు అశ్వత్ తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. షూటింగ్ సెట్స్ నుంచి ఒక ఆసక్తికరమైన బిహైండ్-ది-సీన్స్ (బీటీఎస్) వీడియో క్లిప్‌ను ఆయన పంచుకున్నారు. ఈ వీడియోలో సూపర్ స్టార్ రజనీకాంత్, నటి రాశి ఖన్నాతో ముచ్చటిస్తూ కనిపించారు. "ధర్మన్ మూడో షెడ్యూల్ కోసం మళ్లీ తలైవర్‌తో కలిశాను" అంటూ ఈ పోస్ట్‌కు క్యాప్షన్ జోడించారు. ఈ క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇటీవలే సెప్టెంబర్ 4న ఈ చిత్ర రెండో షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్ర నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్.. రజనీకాంత్ ఒక సీనియర్ మెడికల్ ఫ్యాకల్టీగా జూనియర్ డాక్టర్లకు పాఠాలు చెబుతున్న సన్నివేశాలతో కూడిన వీడియోను విడుదల చేసింది. ఈ లుక్‌కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఈ చిత్రాన్ని లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మిస్తున్నారు. కమల్ నిర్మాణంలో రజనీ నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ధర్మమే వెల్లుమ్' (ధర్మమే గెలుస్తుంది) అనే ట్యాగ్‌లైన్‌తో కమల్ హాసన్ స్వయంగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ చిత్రంలో రజనీకాంత్ ఒక వైద్యుడి పాత్రలో నటిస్తూనే, సమాజంలోని నేరస్థులను శిక్షించే శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది.

'ది ప్యారడైజ్'కు సెన్సార్ పూర్తి..

నేచురల్ స్టార్ నాని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్' సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఫిల్మ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన ఈ సినిమా మొత్తం 2 గంటల 49 నిమిషాల నిడివితో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం గురించి నాని మాట్లాడుతూ, తన 18 ఏళ్ల సినీ కెరీర్‌లో ఇంతగా శ్రమించిన సినిమా మరొకటి లేదని అన్నారు. "శారీరకంగా, మానసికంగా 'ది ప్యారడైజ్' నన్ను బాగా అలసిపోయేలా చేసింది. ఇంత కష్టపడి నేను మరో సినిమాకు పనిచేయలేదు" అని ఇటీవల మీడియా సమావేశంలో తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులపై కూడా ఆయన స్పష్టత ఇచ్చారు. "సినిమాలో నీటి అడుగున సన్నివేశాలు ఉన్నాయని, వెయ్యి మందితో ఫైట్ ఉంటుందని వార్తలు వస్తున్నాయి. వాటిలో నిజం లేదు. ఇది ఒక వాస్తవిక కథ. యాక్షన్ సన్నివేశాలు చాలా ఉన్నాయి. హింసలో కూడా ఓ భావోద్వేగం ప్రేక్షకులకు కనపడుతుంది" అని వివరించారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, "సినిమా కాస్త ఆలస్యమైనా, విడుదలైన ప్రతి అప్‌డేట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇది ఒక విప్లవాత్మక, భావోద్వేగభరితమైన చిత్రం. తల్లీకొడుకుల కథతో పాటు, అణచివేతకు గురైన ఒక సమాజం కథ ఇది" అని అన్నారు. కాళోజీ మాటలను గుర్తుచేస్తూ, "'పుట్టుక మనది, చావు మనది, కానీ మన బతుకంతా దేశానిది' అనే వాక్యం ఈ కథకు స్ఫూర్తి. దేశం కోసం పోరాడిన ప్రజలకు, అదే దేశంలో చోటు లేనప్పుడు ఏం చేయాలో తెలియక తిరగబడటమే 'ది ప్యారడైజ్' కథ" అని తెలిపారు. అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తిస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 24న విడుదల కానుంది.

పాత్రకు ప్రాధాన్యం ఉన్న పాత్రలనే చేస్తా: నటి అంజలి

వరుస సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో అలరిస్తున్నారు నటి అంజలి. తాజాగా 'బహిష్కరణ' సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఇందులోని ఇంటిమేట్ సీన్స్‌పై స్పందించారు. 'కెరీర్ ప్రారంభం నుంచే నాకు మంచి పాత్రలు వచ్చాయి. నా పాత్రకు ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్ట్‌లనే ఎంచుకున్నాను. ప్రతీ సినిమాకు హోమ్ వర్క్ చేస్తాను. కొన్ని సినిమాల కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను. యాక్షన్ సన్నివేశాలు కూడా డూప్ లేకుండా చేస్తాను. 'నవరస' సిరీస్ చేసినప్పుడు కాస్ట్యూమ్ కారణంగా కొన్ని గంటలపాటు వాష్‌రూమ్‌కు కూడా వెళ్లలేదు. 'బహిష్కరణ'లో ఇంటిమేట్ సన్నివేశాలు చేసే సమయంలో అందరినీ బయటకు పంపి వాటిని చిత్రీకరించారు. అయినా ఆ సీన్ చేసే సమయంలో కొంచెం గందరగోళానికి గురయ్యాను. ఇప్పటివరకు ఇలాంటివి చేయలేదు. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' మంచి సినిమా. నా పాత్రకు నేను ఎంతవరకు న్యాయం చేయగలను అనేది నా చేతిలో ఉంటుంది. సినిమా ఫలితం విషయంలో నేనేం చేయలేను. నా పాత్రకు అనుకున్నదానికంటే మంచి స్పందన వచ్చింది. 'సోషల్ మీడియాలో వచ్చే నెగెటివిటీ గురించి పట్టించుకోను. నా గురించి ఎవరైనా తప్పుగా రాసినప్పుడు చదివి బాధపడతాను. కానీ వెంటనే మర్చిపోతాను. ఇతరుల కోసం పనులు చేయడం మానేశాను. నా పెళ్లిపై కూడా ఎన్నో వార్తలు వచ్చాయి. అలా వస్తున్నాయని నేను పెళ్లి చేసుకోలేను కదా. సమయం వచ్చినప్పుడు చేసుకుంటాను' అని చెప్పారు.

ఎన్టీఆర్ మంచి డ్యాన్సర్

కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ ప్రశంసలు

ఎన్టీఆర్ అద్భుతమైన డ్యాన్సర్ అంటూ ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ ప్రశంసలు కురిపించారు. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఎదురైన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ హీరోను కొనియాడారు. ఎన్టీఆర్‌తో కలిసి పనిచేయడంపై ఆనందాన్ని వ్యక్తంచేశారు. 'దేవర'లోని ఓ గీతానికి నేను నృత్యరీతులు సమకూర్చా. అందులో క్లిష్టమైన స్టెప్పులేవు. చాలా సింపుల్‌గా కంపోజ్ చేశా. ఎన్టీఆర్ స్వీట్ డ్యాన్స్ అదిరిపోతుంది. మీరంతా తప్పక ఎంజాయ్ చేస్తారు' అని అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించారు. బాస్కో- సీజర్ ద్వయానికి సినీ అభిమానుల్లో విశేషమైన క్రేజ్ ఉండేది. 'జిందగీ నా మిలేగీ దొబారా'లోని సెనోరిటా పాటకుగానూ 2011లో ఈ ద్వయం జాతీయ అవార్డు అందుకుంది. తెలుగులో 'శ్రీమంతుడు', 'ధ్రువ' తదితర చిత్రాల్లోని పాటలకు కొరియోగ్రఫీ చేశారు. 2016 నుంచి వారిద్దరూ వేర్వేరుగా పని చేస్తున్నారు. ఓవైపు కొరియోగ్రాఫర్‌గా సాగుతూనే 'రాకెట్ గ్యాంగ్' చిత్రంతో దర్శకుడిగా మారారు బాస్కో. ఇటీవల విడుదలై నెట్టింట ట్రెండింగ్‌లో నిలిచిన 'తోబా తోబా' (బ్యాడ్ న్యూజ్) సాంగ్ బాస్కో కొరియోగ్రఫీ చేసిందే. చాలాకాలం తర్వాత తెలుగులో 'దేవర'కు వర్క్ చేశారు. జాన్వీ కపూర్ హీరోయిన్. తొలి భాగం సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకురానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com